



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





శ్రీశైలంలో నేటి నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లకు ఆహ్వానం

3



# క్వాంటం విప్లవానికి నాంది

## యువత భవితకు పునాది

### క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణానికి భూమి పూజ చేసిన కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

ఫిబ్రవరి 7... ప్రపంచ దిశను మార్చి అమరావతి వైపు అడుగులు వేసేలా చేసిన రోజు... ఆంధ్రుల కలలకు ప్రతిరూపంగా పురుడుపోసుకుంటున్న అమరావతిని పూర్తిస్థాయి ఎకో సిస్టమ్‌గా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్న రోజు. క్వాంటం వ్యాలీ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన రోజు... ఐటీ విప్లవంలో మనం సాధించిన విజయాన్ని 'క్వాంటం' రంగంలోనూ పునరావృతం చేయాలని సంకల్పించిన రోజు. ఇందుకోసం తాను శిల్పిగా మారి క్వాంటం వ్యాలీ రూపకల్పనకు నడుంబిగించారు. ఆయనే నవ్యాంధ్ర నిర్మాత, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. క్వాంటం విప్లవానికి నాంది పలికి యువత భవితకు పునాది వేయడానికి ప్రతినబూనారు.

సాంకేతిక రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలపాలన్న ఆశయంతో అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో 'క్వాంటం వ్యాలీ' భవనాల నిర్మాణానికి కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి భూమి పూజ చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.

- లోపలి పేజీల్లో..




భారతదేశ క్వాంటం టెక్నాలజీకి పునాది

# మన క్వాంటమ్ వ్యాలీ

ఫ్రంటియర్ ఇన్నోవేషన్ సృష్టికర్తగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెడతాం

క్వాంటమ్ వ్యాలీ భారీ స్థాయిలో హై క్వాలిటీ ఉద్యోగాలను సృష్టిస్తుంది

సీబీఎన్ సారథ్యంలో క్వాంటం విప్లవానికి అమరావతి నాయకత్వం

మన యువతకు హై-వాల్యూ, ఫ్యూచర్-రెడీ ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం

క్వాంటం వ్యాలీ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్



'ఈ రోజు ఇక్కడ జరుగుతున్నది కేవలం సాధారణ భూమి పూజ కాదు. అమరావతిలో మనం భారతదేశ క్వాంటమ్ టెక్నాలజీలో భవిష్యత్ నాయకత్వానికి పునాది వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమరావతిలో చరిత్రాత్మక క్వాంటమ్ వ్యాలీ భవనాల నిర్మాణానికి శనివారం సాయంత్రం జరిగిన భూమి పూజలో ఆయన పాల్గొన్నారు. క్వాంటమ్ వ్యాలీలో తమ సంస్థల ఏర్పాటుకు 14 సంస్థలు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నాయి.

4

### కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఏమన్నారంటే...

సాధారణంగా మనం అంతా ఇవాళ జీవిస్తూ రేపటి గురించి ఆలోచన చేస్తాం. కానీ సీఎం చంద్రబాబు రేపటి రోజులో జీవించి ఆ మర్నాటి రోజు గురించి ఆలోచన చేస్తారు.

- విశాఖను డీప్‌సీ రీసెర్చ్ కేంద్రంగా మార్చేలా ప్రధాని మోదీ ఎర్రకోట నుంచి ప్రకటించారు. ఆ కార్యాచరణ వేగంగా జరుగుతోంది.
- భారత్‌ను సాంకేతికపరంగా అత్యున్నతంగా మార్చడానికి నేషనల్ క్వాంటం మిషన్ సహా వేర్వేరు మిషన్లను ఆవిష్కరించుకున్నాం.
- దానిలో భాగంగానే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీగా అమరావతి ఆవిష్కృతం అవుతోంది.
- నేషనల్ క్వాంటం మిషన్ కోసం రూ.6వేల కోట్లు కేటాయించారు.
- రక్షణ, ఆరోగ్యం, ఆర్థికం... ఇలా వేర్వేరు రంగాల్లో వేగవంతమైన పరిశోధనలు, ఆవిష్కరణలకు ఇది కేంద్రంగా మారుతుంది.
- క్వాంటంలో ఇప్పటికే బీటెక్ కోర్సు అందిస్తున్నాం. త్వరలోనే ఎంటెక్ కోర్సు అందించేందుకు కార్యాచరణ చేపడతాం.
- పవిత్రమైన అమరావతి రాజధాని నుంచి భారత్ క్వాంటం ప్రయాణాన్ని ప్రారంభించింది.
- వికసిత్ భారత్‌లో ఇది కీలకమైన ముందడుగు అవుతుందని ఆకాంక్షిస్తున్నాను.

క్వాంటం వ్యాలీతో ప్రపంచ టెక్ మ్యాప్‌లోకి

# అమరావతి

అమెరికాలో సిలికాన్ వ్యాలీ... అమరావతిలో క్వాంటం వ్యాలీ

2026 డిసెంబరు నుంచి క్వాంటం కంప్యూటర్ కార్యకలాపాలు

పరిశోధనలు, ఆవిష్కరణలకు ఐబీఎం ఇన్నోవేషన్ సెంటర్

ఏప్రిల్ 14 నుంచి ఎస్ఆర్ఎం క్యాంపస్‌లో రెండు క్వాంటం కంప్యూటర్లతో రిఫరెన్స్ ఫెసిలిటీ

క్వాంటం రంగంలో పరిశోధనలకు 15 కంపెనీల ఎంవోయూలు

గన్నవరం మేధా టవర్స్ నుంచి కార్యకలాపాలు ప్రారంభించిన 20 కంపెనీలు

కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన



క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో ప్రపంచ టెక్ మ్యాప్‌లోకి అమరావతి అడుగుపెట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారు. ఐటీ కంపెనీలతో అమెరికా సిలికాన్ వ్యాలీగా మారితే ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంతో అమరావతిని క్వాంటం వ్యాలీగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి అమరావతి క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

2

చైతన్యరథం

# క్వాంటం వ్యాలీతో ప్రపంచ టెక్ మ్యాప్‌లోకి అమరావతి



- అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. అమరావతిలో క్వాంటం వ్యాలీ
- 2026 డిసెంబరు నుంచి క్వాంటం కంప్యూటర్ కార్యకలాపాలు
- ఆన్‌లైన్ క్వాంటం క్లౌడ్ సర్వీసెస్‌ను అందుబాటులోకి తెచ్చిన టీసీఎస్
- పరిశోధనలు, ఆవిష్కరణలకు ఐబీఎం ఇన్నోవేషన్ సెంటర్
- క్వాంటం నిపుణుల శిక్షణకు వైసర్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్
- ఏప్రిల్ 14 నుంచి ఎస్ఆర్ఎం క్యాంపస్‌లో రెండు క్వాంటం కంప్యూటర్లతో రిఫరెన్స్ ఫెసిలిటీ
- క్వాంటం రంగంలో పరిశోధనలకు 15 కంపెనీల ఎంవోయూలు
- గన్నవరం మేధా టవర్స్ నుంచి పని ప్రారంభించిన 20 కంపెనీలు
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణానికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- క్వాంటం హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా చెక్కులు అందించిన సీఎం , కేంద్ర మంత్రి

అమరావతి (చైతన్యరథం): రాజధానిలోని తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెం వద్ద సీఆర్డీఏ కేటాయించిన 50 ఎకరాల భూమిలో క్వాంటం వ్యాలీ టవర్స్ నిర్మాణానికి కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి సీఎం చంద్రబాబు శనివారం భూమి పూజ చేశారు. దేశంలో తొలి 133 క్యూబిట్ క్వాంటం సిస్టమ్స్ 2తో కూడిన అమరావతి క్వాంటం కంప్యూటర్ సెంటర్‌ను ఏపీ ప్రభుత్వ భాగస్వామ్యంతో ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు ఏర్పాటు చేయనున్నాయి. క్వాంటం కంప్యూటింగ్ సహా కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ మారనుంది. క్వాంటం కంప్యూటర్ భవనాల శంకుస్థాపన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...

'అమరావతి, ఆంధ్రప్రదేశ్‌తో పాటు భారత్‌కు కూడా ఇదో చారిత్రాత్మక రోజు. క్వాంటం వ్యాలీ భవనాలతో పాటు గ్లోబల్ క్వాంటం రివల్యూషన్ లో భాగమైన నిపుణుల తయారీకి కూడా ఇది పునాది. ఐక్యరాజ్యసమితి కూడా ఈ ఏడాదిని ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీగా ప్రకటించింది. ఇది క్వాంటం ట్రాన్సిషన్ మూమెంట్‌గా నిలిచిపోతుందని భావిస్తున్నాను. ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక సామర్థ్యాలు పెరుగుతున్న నేపథ్యంలో క్వాంటం టెక్నాలజీ ఓ కీలకమైన ముందడుగు. వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకోలేక పోయింది. కానీ ఐటీ విప్లవంలో మనం ముందడుగు వేశాం. గతంలో హైదరాబాద్‌లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చి హైటెక్ సిటీ ప్రారంభించాం. అది ఓ గేమ్ చేంజర్‌గా మారి ఫలితాలను ఇస్తోంది.

హైటెక్ సిటీ తరహాలోనే క్వాంటం టెక్నాలజీకి కేంద్రంగా అమరావతిని మారుస్తాం. భారత్‌లో ఏర్పాటు చేస్తున్న తొలి అమరావతి క్వాంటం వ్యాలీని ప్రారంభించిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను కలకాలం గుర్తించుకుంటాం. సాంకేతిక విప్లవాన్ని ఆచరించే ప్రధాని నరేంద్ర మోదీ కూడా బీఎస్ఎన్ ఎల్ 4 స్టాగ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సాంకేతికత ద్వారా 6జీ కమ్యూనికేషన్ కూడా సాధ్యం అవుతుంది. ఇదే తరహాలో భారత్ నుంచి వేర్వేరు ఉత్పత్తులను ప్రపంచానికి అందించాలని ఆకాంక్షిస్తున్నాను. వచ్చే 30-40 ఏళ్లలో ఆచరణ లోకి వచ్చే అంశాలపై నేనెప్పుడూ ఆలోచన చేస్తాను. దానికి అనుగుణంగానే ప్రణాళికలు ఉంటాయి. టెక్నాలజీని అంది పుచ్చుకున్న దేశమే భవిష్యత్తులో అభివృద్ధి సాధిస్తుంది. క్వాంటం వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలకు కేంద్రంగా ఏపీ మారుతుంది. అని ముఖ్యమంత్రి అన్నారు.

## అమరావతి క్వాంటంలో క్వాంటం ఎకో సిస్టం



క్వాంటం డిజైన్స్, క్వాంటం ఉత్పత్తులు, ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్‌కు అమరావతి కేంద్రం అవుతుంది. డిఫెన్స్, హెల్త్ కేర్, ఎనర్జీ, ఫైనాన్స్, క్లైమాట్ మోడలింగ్‌కు అమరావతి క్వాంటం వ్యాలీలో పరిశోధనలు, ఆవిష్కరణలు జరుగుతాయి. ఇప్పటివంకు అంతా అమెరికాలోని సిలికాన్ వ్యాలీ గురించి మాట్లాడేవారు ఇక నుంచి అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి మాట్లాడుకుంటారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ల్యాండ్ పూలింగ్ విధానం ద్వారా రాజధాని నిర్మాణం చేస్తున్నాం. దీనికి ఇక్కడున్న రైతులే ప్రధాన భాగస్వాములు. ఓ గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ గా అమరావతి తయారవుతుంది. ప్రపంచ శ్రేణి క్వాంటం టెక్నాలజీ నగరంగా అమరావతి మారుతుంది. భారత్‌లోని మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. సాంకేతికతను అందిపుచ్చుకున్న వ్యక్తిగా ప్రధాని మోదీ నేషనల్ క్వాంటం మిషన్‌ను తీసుకువచ్చారు. దానిని ఏపీ అందిపుచ్చుకుంది. ఆలోచన చేసిన అతి తక్కువ సమయంలోనే ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ సంస్థలు క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చాయి. 2026 డిసెంబరు నుంచి ఏపీలో తొలి క్వాంటం కంప్యూటర్ పనిచేయటం ప్రారంభిస్తుంది. క్వాంటం కంప్యూటర్ల తయారీ కోసం కూడా మా ప్రయత్నాలు ప్రారంభించాం. క్వాంటం కంప్యూటింగ్ ఉపకరణాలను దేశానికి, ప్రపంచానికి తయారు చేసి ఎగుమతులు చేసే ఆలోచన చేస్తున్నాం. ఏప్రిల్ 14న ఇంటర్నేషనల్ క్వాంటం డే రోజున రెండు స్వదేశీ క్వాంటం కంప్యూటర్లను రెఫరెన్సు ఫెసిలిటీగా ఎస్ఆర్ఎం నుంచి ప్రారంభించబోతున్నాం. క్వాంటం ద్వారా చేసిన ఆవిష్కరణలు నోబెల్ ప్రైజ్ సాధిస్తే రూ.100 కోట్ల నజరానా ఇస్తామని ప్రకటించాం. యువ మేధావులు అంతా దీనిపై పరిశోధనలు చేయాలని పిలుపునిస్తున్నాను. 2030 నాటికి 2.5 లక్షల మంది క్వాంటం నిపుణులు అవసరం అవుతారని అంచనా వేస్తున్నారు. వైసర్ సంస్థ ద్వారా క్వాంటం కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు పిలుపునిస్తే 50 వేల మంది నేర్చుకుంటున్నారు. ఐఐటీ మద్రాస్ అడ్వాన్స్‌డ్ క్వాంటమ్ కోర్సులు అందించినప్పుడు దేశవ్యాప్తంగా 2.08 లక్షల మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో 1.04 లక్షల మంది ఏపీకి చెందిన వారే. దశల వారీగా 35 లక్షల మందికి క్వాంటంలో శిక్షణ ఇచ్చేందుకు

(తరువాయి 3లో..)





# క్వాంటం వ్యాలీతో ప్రపంచ టెక్ మ్యాప్‌లోకి అమరావతి

2వ పేజీ తరువాయి..

వైజర్ సంస్థ ముందుకు వచ్చింది. క్వాంటం ఏఐ, సైబర్ సెక్యూరిటీలో ప్రపంచ వ్యాప్తంగా 50 లక్షల మందికి శిక్షణ ఇచ్చేందుకు ఐబీఎం ముందుకు వచ్చింది. అందులో 10 లక్షల మంది ఏపీకి చెందిన యువతకు శిక్షణ ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాం.

**త్వరలో ఏఐ లివింగ్ ల్యాబ్ యూనివర్సిటీ**

మైక్రోసాఫ్ట్ కూడా కొన్ని పాఠశాలలను దత్తత తీసుకుని శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపడుతోంది. ఐఎస్‌బీ తరహాలోనే ఏఐ లివింగ్ ల్యాబ్ యూనివర్సిటీని ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నాం. ఏఐ, క్వాంటం ఏఐ లో కోర్సులు అందించేలా అమరావతిలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. తొలుత మేధా టవర్స్ లో దీనిని ప్రారంభించి ఆ తర్వాత అమరావతికి తరలిస్తాం. ప్రజలకు ఏఐ లాంటి సాంకేతికత ప్రయోజనం అందాలన్నదే మా ఆలోచన. ఔషదాల ఆవిష్కరణ, వ్యక్తిగత ఆరోగ్యం, వాతవరణ అంచనాలు, క్రాప్ ప్లానింగ్, వాటర్ మేనేజ్మెంట్, పంట ఉత్పత్తులు ఇలా వివిధ అంశాలను అంచనా వేసి సలహాలు అందిస్తాం. అవేర్ ద్వారా ఇప్పటికే ఈ రకమైన సేవలను అందిస్తున్నాం. క్వాంటం ద్వారా మరింత వేగంగా అందించ గలుగుతాం. క్వాంటంతో కూడిన లాజిస్టిక్స్ కారణంగా వ్యయం తగ్గుతుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో వినియోగించటం వల్ల రిస్క్ తగ్గుతుంది. సైబర్ సెక్యూరిటీ కూడా పెరుగుతుంది. విద్యుత్ ఉత్పత్తి రంగంలోనూ దీని వినియోగం ద్వారా అతి తక్కువ వ్యయంతోనే ఉత్పత్తి, పంపిణీ సాధ్యం అవుతుంది. నేషనల్ గ్రిడ్, క్లీన్ ఎనర్జీ



ట్రాన్సిషన్‌లో ఈ సాంకేతికత అత్యుత్తమ ఫలితాలను ఇస్తుందని భావిస్తున్నాను. కుప్పంలోని ఓ 7 తరగతి విద్యార్థి ఏఐ సాంకేతికత ద్వారా బీపీ లాంటి వ్యాధులను గుర్తించేలా యాప్ తయారు చేశారు.ఏపీలోని విద్యార్థులంతా ఏఐ అల్గారిథమ్స్ లో శిక్షణ పొందాలని ఆకాంక్షిస్తున్నాను. ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఒక్కటే కాదు, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్, సెమీ కండక్టర్స్ ఉత్పత్తి లాంటి అంశాల్లో ఇప్పటికే ముందడుగు వేశాం. అమరావతి డీప్ టెక్నాలజీ ప్రయాణంలో భాగస్వాములు కావాలని పరిశ్రమల్ని, విద్యా రంగాన్ని, విద్యార్థులకు పిలుపునిస్తున్నాను. ప్రపంచ శ్రేణి ప్రమాణాలతో అమరావతి క్వాంటమ్ వ్యాలీ భారత క్వాంటమ్ భవిష్యత్తుని నిర్దేశించే ప్రదేశంగా మారుతుంది. క్వాంటం వేగంతో నిర్ణయాలు తీసుకుంటాం. అదే వేగంతో పనులు జరిగేలా చూస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**వ్యాలీ కంటే ముందే క్వాంటం సర్వీసెస్**

అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాల నిర్మాణం కంటే ముందే కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయి. ఆన్ లైన్ ద్వారా క్వాంటం క్లౌడ్ సర్వీసెస్‌ను టీసీఎస్ చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ హారిక్ విన్, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వరంగ సంస్థలు, విద్యా సంస్థలు పరిశోధకులకు క్వాంటం క్లౌడ్ సర్వీసెస్ అందుబాటులోకి వస్తాయని ఆ సంస్థ ప్రకటించింది. పరిశోధనలు, ఆవిష్కరణలకు వీలుగా ఐబీఎం ఆధ్వర్యంలోని క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ను కూడా సీఎం, కేంద్ర మంత్రి ఆవిష్కరించారు. క్వాంటం నిపుణులను తయారు చేసేలా విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా వైసర్ సంస్థ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఇద్దరు నేతలూ ప్రారంభించారు. దశలవారీగా 35 లక్షల మందికి క్వాంటంలో శిక్షణ ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏప్రిల్ 14 తేదీన ఇంటర్నేషనల్ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి లోని ఎస్‌ఆర్ఎం యూనివర్సిటీ క్యాంపస్‌లో రెండు స్వదేశీ క్వాంటం కంప్యూటర్లతో క్వాంటం రిఫరెన్సు ఫెసిలిటీ ప్రారంభం కానుంది. అనంతరం కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో కలిసి అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ బహుమతులు అందించారు. నేషనల్ క్యాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ర్యాండమ్ నెంబర్ జనరేషన్, కీ డిస్ట్రిబ్యూషన్, క్వాంటం ఆప్టిమైజేషన్ థీమ్‌లతో ఏపీ ఉన్నత విద్యామండలి ఈ హ్యాకథాన్ నిర్వహించింది. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్, టీసీఎస్ సీటీవో హారిక్, ఎల్అండ్‌టీ డైరెక్టర్ సతీష్‌కుమార్, ఐఐటీ చెన్నై, తిరుపతి ప్రొఫెసర్లు కామకోటి, సత్యనారాయణ సహా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





## శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

# సీఎం చంద్రబాబు, లోకేష్‌కు ఆహ్వానం

అమరావతి(చైతన్యరథం): మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8వ తేదీ ఆదివారం నుంచి 18వ తేదీ వరకు శ్రీశైలంలో బ్రహ్మో త్సవాలు వైభవోపేతంగా జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ బోర్డు చైర్మన్ రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్వామి వారి చిత్రపటం, ప్రసా దాలను సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఆలయ పండితులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం ఇచ్చారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను ఎమ్మెల్యే, ఆలయ బోర్డు సభ్యులు సీఎంకు వివరించారు. భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, రవాణా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదేవిధంగా మహానందిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే రాజ శేఖర్‌రెడ్డి ఆహ్వానించారు.

**మంత్రి లోకేష్‌కు ఆహ్వానం**

శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఫిబ్రవరి 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్‌కు పాలక మండలి ఆహ్వానం పలికింది. ఈ మేరకు ఉండవ ల్లి నివాసంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆలయ బోర్డు చైర్మన్ రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు మంత్రి లోకేష్‌కు ప్రత్యేక ఆశీర్వచనాలు ఇచ్చారు. స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. మహానందిలో జరిగే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కూడా మంత్రి లోకేష్‌ను ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి ఆహ్వానించారు.

చైతన్యరథం

## భారతదేశ క్వాంటమ్ టెక్నాలజీకి పునాది

# మన క్వాంటమ్ వ్యాలీ

- ఫ్రంటియర్ ఇన్నోవేషన్ సృష్టికర్తగా ఆంధ్రప్రదేశ్‌ను నిలబెడతాం
- క్వాంటమ్ వ్యాలీ భారీ స్థాయిలో హై క్వాలిటీ ఉద్యోగాలను సృష్టిస్తుంది
- సీబీఎన్ సారథ్యంలో క్వాంటమ్ విప్లవానికి అమరావతి నాయకత్వం
- మన యువతకు హై-వాల్యూ, ఫ్యూచర్-రెడీ ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యం
- క్వాంటమ్ వ్యాలీ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్






అమరావతి (చైతన్యరథం): 'కొన్ని సంవత్సరాల క్రితం ప్రపంచం సాఫ్ట్‌వేర్ సేవల సామర్థ్యాన్ని అర్థం చేసుకుంటుండగానే భారతదేశంలో దూరదృష్టి గల ఒక సమర్థ నేత ధైర్యవంతమైన ప్రశ్న వేశారు. హైదరాబాద్‌ను ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ గ్లోబల్ క్యాపిటల్‌గా ఎందుకు మార్చలేం అన్న ఆ ఒక్క ప్రశ్న చరిత్రనే మార్చింది. అది మైక్రోసాఫ్ట్‌తో పాటు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది. భారతదేశంలో లక్షలాది ఉద్యోగాలు సృష్టించింది. అది ఒక నగరాన్ని మాత్రమే కాకుండా ప్రపంచ చిత్రపటంలో భారతదేశ ఐటీ విప్లవానికి నాంది పలికింది. ఆ దూరదృష్టి నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు' అన్నారు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో శనివారం జరిగిన క్యాంటం వ్యాలీ భవనాల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం జరిగిన సభలో లోకేష్ మాట్లాడుతూ...'ఈ రోజు డీప్ టెక్నాలజీస్, మరెన్నో గొప్ప అవకాశాలను సృష్టించే కొత్త యుగంలో, ఆయన మళ్లీ మరో ప్రశ్న వేశారు. క్వాంటమ్ విప్లవాన్ని భారతదేశం ఎందుకు అనుసరించాలి? భారతదేశమే దానిని ఎందుకు ముందుండి నడిపించకూడదు అని. ఆ ప్రశ్నకు సమాధానమే అమరావతి క్వాంటమ్ వ్యాలీ. ముఖ్యమంత్రి గారు మొదటిసారిగా కేబినెట్ సమావేశాల్లో క్వాంటమ్ వ్యాలీ గురించి చర్చించినప్పుడు, చాలా మంది మంత్రులం ఇంటికి వెళ్లి చాట్‌జీపీటీ ద్వారా క్వాంటమ్ అంటే ఏమిటో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాం. ఇతరులు క్వాంటమ్ గురించి చర్చిస్తున్న సమయంలోనే మన ముఖ్యమంత్రి భారతదేశం క్వాంటమ్ టెక్నాలజీని ఎలా ముందుకు నడిపించాలో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సమర్థ నాయకత్వం, దూరదృష్టికి ఇది నిదర్శనం' అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు మూడు బలాలు ఉన్నాయి. అందులో మొదటిది నిరూపితమైన సమర్థ నాయకత్వం. సీబీఎన్ విజన్, బ్రాండ్, విశ్వసనీయత ఈ రోజు ప్రపంచస్థాయి గుర్తింపు పొందాయి. పెట్టుబడిదారులు హామీలను పొందడమే గాక చరిత్రను చూస్తారు. రెండవది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. ఇందుకు రెండు స్పష్టమైన ఉదాహరణలు ఇస్తాను. గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడిని సాధించేందుకు మేము 12 నెలలు లక్ష్యం పెట్టుకుని 13 నెలల్లో పూర్తి చేసి రికార్డు సృష్టించాం. రెండవది అర్సెలార్ మిట్టల్ ప్రాజెక్ట్ కేవలం ఒక సంవత్సరంలో సాకారం చేశాం. దేశంలోని ఇతర ప్రాంతాల్లో అసాధ్యం అనుకున్నది ఇక్కడ సాధ్యమైంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్‌లోని డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఆయా సంస్థలకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై నిర్దిష్ట హామీ, వేగం, స్పష్టత, జవాబుదారీతనంతో ముందుకు సాగింది. ఏదైనా ఒక కంపెనీ ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాక అది ఆ కంపెనీకి సంబంధించిన ప్రాజెక్ట్ కాదు. మా సొంత ప్రాజెక్ట్ గా భావించి బాధ్యత తీసుకుంటాం. వారితో కలిసి పనిచేస్తూ అత్యంత ప్రాధాన్యమైనదిగా భావించి ప్రాజెక్టు స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు, అనుమతులు కల్పిస్తాం. మూడవది అత్యంత కీలకమైనది. ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ రాష్ట్రం. పెట్టుబడుల ఆకలితో ఉన్న మేం ఉత్సాహంగా, వేగవంతంగా ప్రణాళికలు అమలు చేసేందుకు సర్వసన్నద్ధంగా ఉన్నాం.

ఈ నేపథ్యంలో ప్రపంచంలోనే మొట్టమొదటిగా అమరావతి క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టి క్వాంటమ్ ఎకో సిస్టమ్ ఏర్పాటుచేస్తున్నాం. హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, అల్గారిథమ్‌లు, ఉత్పత్తులు, ఎగుమతులు, ప్రతిభావంతులకు శిక్షణ... అన్నీ ఒకేచోట ఉండేలా దీనికి రూపకల్పన చేశాం. ఈ సంకల్పం ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ వినియోగదారుగా కాకుండా, భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యున్నత సాంకేతిక ఆవిష్కరణ సృష్టికర్తగా నిలబెడుతుంది. అమరావతిని ప్రపంచంలోని ఐదు అత్యున్నత క్వాంటమ్ హబ్‌లలో ఒకటిగా ఉంచడమే మా ధ్యేయం. ఆంధ్రప్రదేశ్‌లో తయారైన క్వాంటమ్ కంప్యూటర్లు, కాంపోనెంట్‌లను ప్రపంచానికి ఎగుమతి చేయాలన్నది మా లక్ష్యం. మన యువతకు ప్రస్తుతం మాత్రమే కాకుండా.. భవిష్యత్‌లో కూడా నిలకడైన ఉపాధి, ఆదాయం, ప్రపంచస్థాయి నైపుణ్యాలతో కూడిన వేలాది ఉద్యోగాలు కల్పించడం మా సంకల్పం. భారతదేశ డీప్ టెక్ ప్రయాణానికి స్థిరమైన ప్రోత్సాహం, వ్యూహాత్మక మద్దతు అందిస్తున్న ప్రధాని మోదీకి మా కృతజ్ఞతలు. కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్, నేషనల్ క్వాంటమ్ మిషన్ కు మా హృదయపూర్వక ధన్యవాదాలు. మేము క్వాంటమ్ మజిలీని ప్రారంభించేటప్పుడు మాకు అన్ని విధాలా సహకారం అందించిన మద్రాసు ఐఐటీ డైరెక్టర్ కామకోటికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ చారిత్రక ప్రయాణంలో వారు ఆంధ్రప్రదేశ్‌తో కలిసి నిలబడ్డారు. క్వాంటమ్ వ్యాలీ ఒక కాన్సెప్ట్ కాదు, అది ఇప్పటికే అమలులో ఉంది. అయితే భారతదేశంలోని అత్యాధునిక 133-క్యూబిట్ ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్ ఇక్కడ ఆవిష్కృతం కాబోతోంది.

భారతదేశంలో మొదటి నేషనల్ క్వాంటమ్ రెఫరెన్స్ ఫెసిలిటీ అమరావతిలో స్థాపితమవుతోంది. సూపర్ కండక్టింగ్, ఫోటానిక్, ఐయాన్ ట్రాప్, న్యూట్రల్ ఆటమ్ టెక్నాలజీలతో బహుళ ప్లాట్‌ఫారాలు ఇక్కడ కో-డెవలప్ చేయబడుతున్నాయి. 50 వేల మంది లెర్నర్లు ఇప్పటికే శిక్షణ పొందుతున్నారు. 10 లక్షల మంది యువతను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దడం మా దీర్ఘకాలిక లక్ష్యం. ఇది టెక్నాలజీ లీప్‌ఫ్రాగ్. మన ఇండస్ట్రీ పార్ట్‌నర్లు IBM, TCS, L&T, SRM యూనివర్సిటీ, QpiAI, QClairvoyance, MoUలు సంతకం చేసిన అన్ని కంపెనీలకు నేను హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్తున్నాను. మీరు ఇక్కడ ఉన్నారంటే గ్లోబల్ ఇండస్ట్రీ అమరావతిని నమ్ముతోందని రుజువైంది. ముఖ్యంగా క్వాంటమ్ వ్యాలీ భారీ స్థాయిలో హై క్వాలిటీ ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఇది క్వాంటమ్ ఇంజనీర్లు, అడ్వాన్స్‌డ్ AI, కంప్యూటింగ్ స్పెషలిస్టులు, చిప్ డిజైనర్లు, క్రయోజెనిక్స్ ఎక్స్‌పర్టులు, RF ఇంజనీర్లు, స్టార్టప్ ఫౌండర్లు, డీప్ టెక్ రీసెర్చర్లకు అవకాశాలను కల్పిస్తుంది. ఇది ఫ్యూచర్-ప్రూఫ్ ఉద్యోగాలు సృష్టించే మార్గం. ఇదే మన యువత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని కేవలం ఉపయోగించకుండా దాని నిర్మాతలుగా మలిచే మార్గం. అమరావతి కేవలం అడ్మినిస్ట్రేషన్ క్యాపిటల్ సిటీ మాత్రమే కాదు. అమరావతి సైన్స్, కంప్యూటేషన్, ఇన్నోవేషన్ క్యాపిటల్ సిటీగా రూపాంతరం చెందబోతోంది. క్వాంటమ్, డీప్ టెక్, ఏఐ, అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ దాని గుర్తింపును నిర్వచిస్తోంది. ఇది గ్లోబల్ టాలెంట్‌ను ఆకర్షించే నగరం. ఇది కేవలం సేవలు మాత్రమే కాకుండా, అత్యాధునిక సాంకేతికత పరిజ్ఞానాన్ని ప్రపంచానికి ఎగుమతి చేసే నగరం. హైదరాబాద్ భారతదేశం ఐటీ విప్లవానికి నాయకత్వం వహించినట్లుగానే విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో అమరావతి భారతదేశం క్వాంటమ్ విప్లవాన్ని ముందుండి నడిపించబోతోంది. ఇండస్ట్రీ, అకాడమియా, స్టార్టప్‌ల భాగస్వామ్యంతో తదుపరి సాంకేతిక శకానికి నేతృత్వం వహించడానికి ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.






# క్వాంటం విప్లవానికి శ్రీకారం

దేశంలో క్వాంటం విప్లవానికి నాయకత్వం వహించే దిశగా ఏపీ తొలి అడుగు వేసింది. సరికొత్త సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో క్వాంటం వ్యాలీ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, కందుల దుర్గేష్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, ప్రొఫెసర్లు కామకోటి, సత్యనారాయణ, మధుమూర్తి గారు, ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్, ఎల్ అండ్‌టీ ప్రతినిధి సతీష్, టీసీఎస్ ప్రతినిధి హారిక్ విన్, ఐబీఎం ప్రతినిధి అమిత్ సింఘీ పాల్గొన్నారు. అనంతరం ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్వాంటం సైన్స్ అండ్ టెక్నాలజీ, నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్-2025లో విజేతలుగా నిలిచిన బృందాలకు సర్టిఫికెట్లతో సహా నగదు బహుమతుల చెక్కులను అందించారు.





















# కాలరెగరేసేలా చంద్రన్న పాలన

**- రప్పా..రప్పా కాదు..రాష్ట్రాభివృద్ధిపై చర్చకు రండి**
**- జగన్‌కు, వైసీపీ నాయకులకు మంత్రి సవిత సవాల్**
**- కడప టీడీపీ కమిటీ ప్రమాణస్వీకారోత్సవానికి హాజరు**

కడప(చైతన్యరథం): రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కాలరెగరేసేలా పాలన సాగిస్తోందని జిల్లా ఇన్‌చా ర్జి మంత్రి, బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. రప్పా..రప్పా నరుకుతామంటూ బెదరింపు లకు దిగడం కాదని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు రావాలని జగన్‌కు, వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. రాబోయే ఎన్నికల్లో కడపలో అన్ని అసెంబ్లీ స్థానాలు, ఎంపీ స్థానాన్ని కూడా కూటమి ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని, ఆ జిల్లాలో క్లీన్ స్వీప్ చేయబోతున్నామని స్పష్టం చేశారు. కడప టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం జరగ్గా మంత్రి పాల్గొన్నారు. టీడీపీ కడప జిల్లా అధ్యక్షుడిగా భూపేశ్‌రెడ్డి, కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించి అభినందనలు తెలి పారు. అన్న ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తరవాతే బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లభించిందన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు అన్ని వర్గాల వారికి ప్రాధాన్యమిస్తూ, పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నారు. మంత్రి నారా లోకేశ్... టీడీపీని,



రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. పార్టీలో కష్టించిన పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తోంది. కష్టకాలంలో పసుపు జెండా మోసిన వారిని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ మరిచిపోరని, పార్టీలోకి యువతకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, సూపర్ సిక్స్ పథకాలను విజయవంతం చేశామని, టీడీపీ కార్యకర్తలు, నాయకులు కాలరెగరేసేలా సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. కడపలో నాలుగున్నర లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయి. వచ్చే సాధారణ ఎన్నికల్లో కడపలో క్లీన్ స్వీప్ చేస్తామని, అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ, పార్లమెంట్ స్థానంలో కూటమి విజయం సాధించడం తథ్యమని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు ప్రజలను రప్పా..రప్పా నరుకుతామని బెదిరించడం సరికాదు. జగన్‌కు, వైసీపీ నాయకులకు సత్తా ఉంటే కూటమి ప్రభుత్వ పాలనపై, రాష్ట్ర అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.

**వైవీ సుబ్బారెడ్డికి ప్రాణహాని**

తిరుపతి లడ్డూ కల్తీ అయిందని స్వయంగా టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అంగీకరించారు. వెంకన్న ప్రసాదం కల్తీ అయిందని లోకమంతా కోడై కూస్తుంటే జగన్, ఆయన బ్యాచ్ మాత్రం బుకాయిస్తున్నారని మండిపడ్డారు. తిరుమల ప్రసాదం కల్తీ జరిగిందని వైవీ సుబ్బారెడ్డి అంగీకరించడంతో వైసీపీ నాయకులకు ఏమి చేయాలో పాలుపోవడం లేదన్నారు. ప్రస్తుతం వైవీ సుబ్బారెడ్డికి ప్రాణహాని ఉందని తెలిపారు. జిల్లాలో టీడీపీ పటిష్టతకు చిత్తశుద్ధితో పనిచేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు భూపేశ్ రెడ్డికి, కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వరదరాజులరెడ్డి, పుట్టా సుధాకర్‌యాదవ్, పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, మాధవీరెడ్డి, పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, డీసీసీబీ చైర్మన్ సూర్యానారాయణరెడ్డి, షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, మాజీ ఎమ్మెల్సీలు పుత్తా నర్సింహారెడ్డి, సి.నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అమీర్‌బాబు, బద్వేల్ ఇన్‌చార్జి రితీష్‌రెడ్డి, మల్లెల లింగారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్ పాల్గొన్నారు.

# మన్‌కీ బాత్‌పై విస్తృత ప్రచారం

**- గ్రామస్థాయిలో అవగాహనకు కమిటీ**
**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

విజయవాడ(చైతన్యరథం): మన్‌కీ బాత్‌లో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అనేక అంశాలు ప్రస్తావిస్తున్నారు..ఈ విషయాలు దేశ ప్రజలు అందరూ తెలుసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఉద్బోధించారు. మట్టిలో మాణిక్యం వెలికి తీసిన చందంగా గ్రామస్థాయిలో ఉన్న ప్రావీణ్యతను ప్రపంచానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ వేదిక ద్వారా తెలియచేస్తున్నారు. మన్ కీ బాత్ బీజేపీ కార్యక్రమంగా చూడకూడదు..దేశ ప్రజలు బాధ్యతగా భావించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మన్ కీ బాత్ వీక్షణ గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి తీసుకువెళ్లేందుకు బాధ్యులను నియమించారు. వారి కోసం ఏర్పాటు చేసిన ప్రసిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు మన్ కీ బాత్‌పై క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు,



రాష్ట్ర కార్యదర్శి సురేంద్రమోహన్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడి భూ ఆక్రమణ

- **ఆ పార్టీ నేత అండతో తపాలా ఉద్యోగి కబ్జా**
- **16 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న బాధితుడు**
- **అక్రమంగా రికార్డుల మార్పుతో అన్యాయం**
- **ప్రజావినతుల్లో గోడు వెళ్లబోసుకున్న అర్జీదారులు**

మంగళగిరి(చైతన్యరథం): పల్నాడు జిల్లా దుర్గి మండలం ఓబులేసుపల్లి గ్రామానికి చెందిన శ్రీలక్ష్మి టీడీపీ కేంద్ర కార్యాల యంలో ప్రజావినతుల కార్యక్రమంలో తన సమస్యపై అర్జీ అంద జేసింది. తమ గ్రామంలో సర్వే నెంబర్ 18/2లో ఎ.5.90 సెంట్ల పొలం ఉంది. ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. ప్రస్తుతం వైసీపీ నాయకుడు అవుల యోగేశ్వరి భర్త రమేష్ అక్రమంగా తన పేరు మీద ఆన్‌లైన్ చేయించుకున్నాడు. ఈ భూమి తమ పూర్వీకుల కాలం నుంచి తమ సాగులోనే ఉంది. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి విచారణ చేయకుండా యోగేశ్వరి పేరును రికార్డుల్లోకి ఎక్కించారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబుకు వినతిపత్రం అందజేశారు.

**భూ సమస్య పరిష్కరించండి**

నంద్యాల జిల్లా పాణ్యం మండలం కొండజుట్టూరు గ్రామానికి చెందిని పైజున్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లో తమకు 3 సెంట్ల స్థలం ఉంది. దాన్ని ఫోస్టాఫీస్‌లో పనిచేస్తున్న జయలక్ష్మి కబ్జా చేశారు. వైసీపీకి చెందిన సజ్జల సూర్యనారాయణ రెడ్డి ఈ అక్రమ కబ్జాకు అండగా నిలిచి తన స్థలాన్ని వెబ్‌ల్యాండ్ లో ఆన్‌టైం రికార్డుల్లో నమోదు కాకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చి అడ్డుకుంటున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమి కబ్జా చేస్తున్నారు..న్యాయం చేయండి**

అనంతపురం జిల్లా కంబదూరు మండలం మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ ములకనూరు గ్రామంలో సర్వే నంబర్ 152–3లో మొత్తం 5.03 ఎకరాలు 10 సెంట్లు భూమి తమ తల్లి పేరుమీద ఉంది. ఈ భూమిని గత 30 ఏళ్లుగా తమ కుటుంబం శాంతియుతంగా సాగు చేసుకుంటూ జీవనాధారంగా వినియోగించుకుంటున్నాం. అయితే తమ గ్రామానికి చెందిన నాగిరెడ్డి అనే వ్యక్తి తమ పొలంలోకి అక్ర మంగా చొరబడి దాదాపు 2 ఎకరాల భూమిని



ఆక్రమించి తమను పొలం నుంచి బయటకు నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నాడు. వైసీపీ పాలనలో తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ఈ అక్రమాలకు పాల్పడుతున్నాడు. అతనికి సొంతగా 15 ఎకరాల పొలం ఉంది.. అయినా కూడా తమ భూమిని ఆక్రమించుకు న్నా డు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్క రించాలని కోరాడు.

**భూమిని మరొకరికి ఆన్‌లైన్ చేశారు**

పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పుల గ్రామానికి చెందిన అబ్రహాం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ 2008లో ప్రభుత్వం అమలు చేసిన భూ పంపిణీ పథకం కింద తమ గ్రామంలోని సర్వే నెంబర్లు 1617/3, 1613/4లలో కలిపి మొత్తం ఎ.2.63 సెంట్ల భూమి తమ కుటుంబానికి కేటాయించబడింది. ఈ కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం పట్టా పాస్‌బుక్‌తో పాటు అన్ని అధికారిక ధ్రువపత్రాలను జారీ చేసింది. అప్పటినుంచి తన తల్లి గారే ఆ భూమిని ఎటువంటి వివాదం లేకుండా సాగు చేస్తూ జీవనాధారం గా ఉపయోగించుకుంటూ వచ్చారు. అయితే ఇటీవల ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుం డా వెబ్‌ల్యాండ్ /అడంగల్ రికార్డుల నుంచి తన తల్లి పేరును తొల గించి మాచవరపు నరసింహారావు పేరును అక్రమంగా నమోదు చేసుకున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు**

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తిమిరాం గ్రామానికి చెందిన ఈశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తనకు పితృస్వామ్యంగా వచ్చిన భూమిని అన్నతో కలిసి సమాన వాటాలు గా రిజిస్టర్ చేసుకుని అనుభవిస్తున్నాం. తన తమ్ముడు శంకరరావు ప్రస్తుతం విశాఖపట్నం పోలీస్ బ్యారెక్స్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. గత వైసీపీ పాలనలో రెవెన్యూ శాఖలోని కొందరి సహకారంతో తప్పుడు ఎల్‌పీఎం నంబర్లు సృష్టించి తనకు తెలి యకుండా తన భార్య పేరుపై గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ విషయాన్ని అనకాపల్లి జిల్లా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న తన తమ్ముడు తనపై కుటుంబంపై బెదిరింపులకు పాల్పడుతు న్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**తప్పుడు కేసులతో వేధిస్తున్నారు**

పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల గ్రామానికి చెందిన వెంకట లక్ష్మీ తులసి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త గుంటూరు--2 డిపోలో కండక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రాంతానికి చెందిన వైసీపీ పార్టీ కార్యకర్త సయ్యద్ మహమ్మద్ రఫీ, మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ప్రోద్బలంతో అలాగే దాచేపల్లి పోలీసు అధికారులతో కలిసి నకిలీ స్టాంపు పేపర్ తయారీ, ఫోర్జరీ సంతకాల ద్వారా తప్పుడు కేసులు నమోదు చేసి తన భర్తను, తనను తీవ్రం గా వేధించారు వారిపై చర్యలు తీసుకుని ఈ కేసుపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

**ప్రైవేటు స్థలంలో జగనన్న కాలనీ ప్లాట్లు**

గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం పెదకొండూరు గ్రామానికి చెందిన మల్లేశ్వరరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..కృష్ణా జిల్లా బాపులపాడు మండలం అంపాపురం గ్రామంలోని 'విజయ వాడ టౌన్‌షిప్' (సెక్టార్–2)లో ప్లాట్ నెం:1318 (6 సెంట్లు)ను 2009లో రిజిస్ట్రేషన్ (డాక్యుమెంట్ నెం: 2318/2009) చేయిం చుకున్నాను. ఇటీవల తన స్థలాన్ని అమ్ముకునేందుకు వెళ్లగా అందులో గత ప్రభుత్వం 'జగనన్న కాలనీ' కింద ఇతరులకు ప్లాట్లు ఇచ్చి పునాదులు కూడా వేయించింది. పంచాయతీ అధికారులను సంప్రదించగా తమ వద్ద ఎటువంటి రికార్డులు లేవని సమాధానం ఇచ్చారు. యజమానికి ఎటువంటి సమాచారం లేకుండా ప్రైవేటు స్థలంలో ప్రభుత్వ గృహాల నిర్మాణం చేపట్టారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా అమరావతి

- క్వాంటం వ్యాలీ ఏర్పాటుతో యువతకు ఉజ్వల భవిష్యత్తు
- భూమి పూజతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవానికి బీజం
- సీఎం చంద్రబాబు కృషి ప్రశంసనీయం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ గమనాన్ని మార్చే ఒక మహా అద్భుతానికి అమరావతి వేదికగా నిలిచిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు శనివారం సీఎం చంద్రబాబు చేసిన భూమి పూజ రాష్ట్ర భవిష్యత్తును మలుపు తిప్పబోతోందని ఆయన వెల్లడించారు. దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటుకావడం రాష్ట్రానికే గర్వ కారణమని వ్యాఖ్యానించారు. క్వాంటం టెక్నాలజీతో యువతకు హైస్కిల్ ఉద్యోగాలు రావడమే కాకుండా... సరికొత్త ఆవిష్కరణలకు అమరావతి కేంద్రం కానుందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అమరావతి గొప్ప పరిపాలనా రాజధానిగానే కాకుండా ప్రపంచ స్థాయి టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకోవడం ఖాయమన్నారు. కమ్యూనికేషన్స్, క్వాంటం సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డిఫెన్స్, హెల్త్ కేర్, ఫైనాన్స్ తదితర రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఉండబోతోందన్నారు.

**నాడు హైటెక్ సిటీ.. నేడు క్వాంటం వ్యాలీ**

దేశంలో ఇప్పటికే 25 క్యూబిట్ల సామర్థ్యంతో కేవలం రెండు క్వాంటం కంప్యూటర్లు మాత్రమే ఉన్నాయని మంత్రి సత్యకుమార్ చెప్పారు. అమరావతిలో ఏకంగా 133 క్యూబిట్ల సామర్థ్యంతో అత్యంత ఆధునిక క్వాంటం కంప్యూటర్ సెంటర్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు కృషి చేయడం ఆయన దార్శనికతకు నిదర్శనమని చెప్పారు. ప్రపంచంలో తొలిసారిగా 2019లో కమర్షియల్ క్వాంటం కంప్యూటర్‌ని ప్రఖ్యాత ఐబీఎం సంస్థ ఆవిష్కరించిన ఏడు సంవత్సరాల్లోనే అమరావతిలో దానికి సీఎం శ్రీకారం చుట్టడం గర్వించదగిన విషయమన్నారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ ఏర్పాటుతో ఐటీ రంగంలో సరికొత్త విప్లవాన్ని తెచ్చిన చంద్రబాబు కృషితో ఏర్పాటు కాబోతున్న క్వాంటం వ్యాలీ నవ్యాంధ్ర ఆర్థిక వ్యవసకు కూడా వెన్నెముకగా ఉండబోతోందని కొనియాడారు. కేంద్ర సంస్థలు, బ్యాంకుల ప్రధాన కార్యాలయాలు, ఇతర సంస్థలు ఏర్పాటుకానున్న



అమరావతిలో క్వాంటం వ్యాలీ రాక సరికొత్త ఒరవడి సృష్టించబోతోందన్నారు. గత వైసీపీ పాలనలో అమరావతి అభివృద్ధి ఘోరంగా దెబ్బతిందన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు.

## క్యాంటమ్ వ్యాలీతో సరికొత్త శకం

**- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీకి నేడు అమరావతిలో శంకుస్థాపన రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజుగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అభివర్ణించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో దేశ భవిష్యత్తు సాంకేతిక రంగాన్ని మలుపు తిప్పే చారిత్రాత్మక ఘట్టం ఇది. అమరావతిలో రూపుదిద్దుకుంటున్న క్వాంటమ్ వ్యాలీ దేశానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుతో ప్రపంచ స్థాయి పరిశోధన కేంద్రాలు, గ్లోబల్ టెక్నాలజీ సంస్థల పెట్టుబడులతో పాటు స్టార్టప్ ఎకో సిస్టం విస్తరిస్తుంది. లక్షల మందికి యువతకు నైపుణ్య శిక్షణ, పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వైసీపీ హయాంలో రాష్ట్రంలో గొడ్డళ్లు, కోడి కత్తుల పరిశ్రమలు విచ్చలవిడిగా విస్తరించాయి. నేడు కూటమి పాలనలో రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ, ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలు, పరిశ్రమలు విస్తరిస్తున్నాయని తెలిపారు.

## పేదల ఆరోగ్యానికి అండగా సీఎంఆర్ఎఫ్

**- లబ్ధిదారులకు త్వరితగతిన సాయం**

**- ఆర్అండ్‌బీ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

బనగానపల్లె(చైతన్యరథం): సీఎంఆర్ఎఫ్ కింద 65 మంది లబ్ధిదారులకు రూ.9.20 లక్షల విలువైన చెక్కులు, ఇద్దరు లబ్ధిదా రులకు ఎల్‌వోసీ కింద రూ.6.75 లక్షలను మంత్రి బీసీ జనార్ద న్‌రెడ్డి పంపిణీ చేశారు. మొత్తంగా 67 మంది లబ్ధిదారులకు రూ. 15.95 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. వైద్య సహాయం పొందిన రోగుల ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసు కున్నారు. కూటమి పాలనలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి – సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. పేదల పాలిట కల్ప తరువు.. సీఎం రిలీఫ్ ఫండ్. నిరుపేద ప్రజల ఆరోగ్యానికి కూట మి ప్రభుత్వంలో కొండంత అండగా ఉంది. పేదలకు కూటమి ప్రభుత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో వైద్యసహాయం అందజేశా రు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిం దని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులకు త్వరితగతిన సాయం అందేలా తమ వంతు కృషి చేస్తున్నా మని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కుటుంబ



పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని తెలిపారు.

**రహదారుల అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ**

నంద్యాల జిల్లా పాణ్యం –బనగానపల్లె రోడ్డులో అభివృద్ధి పనులను రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రహదారుల పనుల పురోగతిపై అధికారులను ఆరా తీశారు. నిర్ణీత గడువులో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రోడ్ల అభివృద్ధిలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన రోడ్ల కల్పనే లక్ష్యంగా త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తెలిపారు.

## నవ్యాంధ్రకు చారిత్రాత్మక మైలురాయి

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

అమరావతి(చైతన్యరథం): కలల రాజధాని అమరావతిలో క్యాంటమ్ వ్యాలీ శంకుస్థాపన నవ్యాంధ్ర భవిష్యత్తుకు చారిత్రాత్మక మైలురాయి అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వ్యాఖ్యానించారు. నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కొత్త దిశలో నడిపించే శక్తివంతమైన ఇంజన్‌గా, రేపటి ప్రపంచానికి టెక్నాలజీ రాజధానిగా అమరావతి అవతరించబోతోందని తెలిపారు. ఉద్దండరాయు నిపాలెం, అమరావతిలో భారతదేశపు మొట్టమొదటి క్యాంటమ్ వ్యాలీకి శంకుస్థాపన జరగడం రాష్ట్ర చరిత్రలోనే కాక దేశ టెక్నాలజీ ప్రస్థానంలోనూ ఓ కీలక ఘట్టమని పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్ యుగాన్ని దాటి క్వాంటం యుగంలోకి అడుగుపెడుతున్న ఈ మహత్తర ప్రాజె క్టు, నవ్యాంధ్ర యువతకు సరికొత్త అవకాశాల తలుపులు తెరవనుందని తెలిపారు. వ్యవసాయం, వైద్య రంగాలు, పరిశ్రమలు, పరిశో ధన రంగాల్లో విప్లవాత్మక మార్పులకు ఈ క్వాంటం వ్యాలీ బాట వేస్తుందన్నారు. హైదరాబాద్‌కు హైటెక్ సిటీ ఎలా గుర్తింపు ఇచ్చిందో, అమరావతికి క్వాంటం వ్యాలీ ప్రపంచస్థాయి గుర్తింపునివ్వనుందని తెలిపారు. ఐబీఎం–టీసీఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల భాగ స్వామ్యంతో ఈ ప్రాజెక్టు ముందుకు సాగడం రాష్ట్రానికి గర్వకారణం. ఈ దార్శనిక ఆలోచనకు పునాదులు వేసిన విజన్ ఉన్న నాయకుడు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యువతను ముందుకు నడిపిస్తున్న లోకేష్ కృషి ఫలితంగానే అమరావతి ఈ రోజు భవిష్యత్‌కు కేరఫ్ అడ్రస్‌గా మారుతోందని కొనియాడారు. అమరావతి రాజధాని పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగేలా, దేశానికి ఆదర్శంగా నిలిచేలా ఈ క్వాంటం వ్యాలీ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ చారిత్రాత్మక సందర్భంలో రాష్ట్ర ప్రజలకు, నవ్యాంధ్ర యువతకు శుభాకాంక్షలు తెలిపారు.



# గిరిజన తండాలకు సోలార్ విద్యుత్

- మంత్రి గొట్టిపాటి కృషితో వెలుగులు
- స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి..
- ఆ ప్రాంత తండా వాసుల ఆనందం

యర్రగొండపాలెం(చైతన్యరథం): దేశ స్వాతంత్ర్యానంతరం తొలిసారి కూటమి పాలనలో గిరిజన తండాలు సోలార్ వెలుగులుతో వెలుగులు విరజిమ్ముతున్నాయి. ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గిరిజన తండాలు జనావాసాల నుంచి సుమారు 60 కిమీ దూరంలో ఉన్నాయి. దశాబ్దాల తరబడి వారు కనీసం సాంప్రదాయ విద్యుత్‌కు కూడా నోచుకోలేదు. అరకొర వసతులతో అక్కడి ప్రజలు జీవనం గడిపేవారు. గత ఎన్నికల ముందు అక్కడ ప్రజల స్థితిగతులను తెలుసుకున్న ఎరిక్షన్‌బాబు అధికారంలోకి వచ్చాక విద్యుత్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి విద్యుత్ శాఖ మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. మంచి పనులను ప్రోత్సహించడంలో ముందుండే సీఎం చంద్రబాబు ఆఫ్‌గ్రిడ్ సోలార్ పథకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో పాలుట్ల గిరిజన తండాల్లోని సుమారు 611 కుటుంబాలలో సోలార్ వెలుగులు నింపాయి. సుమారు రూ.2.86 కోట్ల వ్యయంతో ప్రతీ ఇంటికి ఒక ఫ్యాన్, 5 ఎల్ఈడీ లైట్లు, మొబైల్ ఫోన్ చార్జింగ్ సాకెట్‌ను మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, కలెక్టర్ పి.రాజాబాబు, టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తండా వాసులకు శుక్రవారం రాత్రి అందజేశారు. దేశ స్వాతంత్ర్య అనంతరం తమ తండాలో సోలార్ వెలుగులు నిండటంతో ఆనందంగా తండావాసులు సీఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.



చైతన్యరథం

## మక్కువ ప్రజల కల నెరవేరింది

- గ్రామీణ ప్రాంతాలకు రవాణా ప్రధాన లక్ష్యం
- స్త్రీ శిశు సంక్షేమ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- మక్కువ రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన



శ్రీకాకుళం(చైతన్యరథం): మక్కువ ప్రధాన రోడ్డు విస్తరణ పనులకు రూ.2.65 కోట్లతో మంత్రి గుమ్మడి సంధ్యారాణి శంకుస్థాపన చేశారు. అవసరమైతే మరో రూ.కోటి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. మంత్రి రాకతో మక్కువ ప్రధాన రహదారి జనసంద్రంగా మారింది. పూలమాలలు, హారతులు, పూల వర్షం, నినాదాలు, సంప్రదాయ గిరిజన నృత్యాలతో మంత్రికి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ప్రధాన రహదారులతో అనుసంధానించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. సాలూరు–మక్కువ రోడ్డుకు రూ.18 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మక్కువ మండలంలో మొత్తం 31 రోడ్లకు రూ.18 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. డోలి రహిత రాష్ట్రం లక్ష్యంగా బీరమాసి, బేలుగొండ రోడ్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. గిరిజన, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో మక్కువలో పండుగ వాతావరణం నెలకొంది.

# చెరువులు, కుంటలు నింపుకోండి..

- వంశధారలో నీటిని విడుదల చేయాలని ఆదేశం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వేసవి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు
- తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలని సూచనలు



నిమ్మాడ(చైతన్యరథం): రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని వంశధార ప్రాజెక్టు నీటిని వినియోగించుకోవాలని, ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, వంశధార ప్రాజెక్టు అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రాజెక్టు నీటిని విడిచిపెట్టాక చెరువులు, కుంటలు నింపుకుని కేవలం తాగునీటికే వాడుకోవాలని రైతాంగానికి స్పష్టం చేశారు. ఈ విషయమై క్షేత్ర స్థాయిలో రైతాంగానికి అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత విషయమై సానుకూలంగా ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రాజెక్టు నుంచి విడిచిపెట్టిన నీటితో చెరువులు, కుంటలు నింపు కోవాలని తద్వారా రానున్న వేసవి ఎద్దడి నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు నిండడంతో తాగునీటి అవస రాలు తీర్చుకునే నిమిత్తం మూగజీవాలకు సైతం ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిని వెంటనే విడుదల చేయాలని అధికారులకు మౌఖికంగా ఆదేశించారు. నీటి వనరుల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం తాగునీటి అవసరాలకే ప్రాజెక్టు నీటిని వాడు కోవాలని, వ్యవసాయ అవసరాలకు వాడుకోవద్దని స్పష్టం చేశారు.

# భారత ఆర్కిటెక్చర్ ప్రపంచానికే ఆదర్శం

- ప్రతి నిర్మాణంలో మన సంస్కృతి ప్రతిబింబిస్తోంది
- జైపూర్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ సభలో మంత్రి కొల్లు రవీంద్ర




జైపూర్: ఆర్కిటెక్చర్ అంటే కేవలం కట్టడాలు మాత్రమే కాదనీ, అది ఒక నాగరికత, సంస్కృతికి ప్రతిబింభమని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జైపూర్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ 2026 ముగింపు సమావేశంలో పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. జైపూర్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ 2026 ముగింపు సభలో పాల్గొనడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్కిటెక్చర్, మెటీరియల్ ఇన్నోవేషన్, సంస్కృతి పరిశ్రమ లను ఇంత అర్థవంతంగా ఒకే చోట చేర్చడాన్ని అభినందించారు. రాజస్థాన్‌లోని చారిత్రాత్మక కోటలు, ప్యాలెస్‌ల నుంచి రాష్ట్రంలోని పురాతన దేవాలయాలు, పట్టణ ప్రణాళికా సంప్రదాయాల వరకు, ఆర్కిటెక్చర్ ఎల్లప్పుడూ ప్రకృతితో మానవ జీవితంతో ఎలా ముడిప డి ఉన్నాయో స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. జైపూర్ ఆర్కిటెక్చర్ ఫెస్టివల్ వంటి పండుగలు దీనిని చాటిచెప్పడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ సహజ శిలలు భారతదేశంలో ఉన్నాయి. మార్బుల్, ఇసుక రాయి నుంచి గ్రానైట్, స్లేట్ రాయి వరకు ఇవన్నీ శతాబ్దాలుగా భారతదేశ నిర్మాణ శైలికి గుర్తింపునకు ప్రధానాధారంగా నిలిచాయి. నేడు ఈ సాంప్రదాయ వనరులు ఆధునిక నిర్మాణ రంగంలో తమ ప్రాముఖ్యతను తిరిగి చాటుకుంటున్నాయని పేర్కొన్నారు. 'ఇండియా స్టోన్‌మార్ట్ 2026' తో పాటు నిర్వహిస్తున్న ఈ చర్చలు, ప్రదర్శనలు, ఆధునిక డిజైన్, ఇంజనీరింగ్, సాంకేతికతతో సహజ శిలలు ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాయో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. మైనింగ్ సహా స్టోన్ కల్చర్‌లో భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ కూడా అత్యంత కీలకం అన్నారు. ముఖ్యంగా గ్రానైట్, వాల్యూ యాడెడ్ రాతి ఉత్ప త్తులలో ఏపీ ముందంజలో ఉంది. ప్రకాశం, చిత్తూరు, అనంత పురం కడప వంటి జిల్లాలలో నాణ్యమైన గ్రానైట్ లభిస్తోంది. ఏపీలోని సహజ వనరులను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్జు న్‌రామ్ మేఘువాల్, ప్రసిద్ధ ఆర్కిటెక్ట్‌లు, ప్లానర్లు, డిజైనర్లు, స్టోన్ మరియు కన్‌స్ట్రక్షన్ రంగాలలోని పారిశ్రామికవేత్తలు, వివిధ దేశా ల నుంచి నిర్మాణ రంగ నిపుణులు పాల్గొన్నారు.

అమరావతిలో ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ క్వాంటం నెర్వ్ సెంటర్‌గా మారుతుంది.
ఇక్కడ ఏర్పాటు కానున్న క్వాంటం వ్యాలీ నుంచి క్వాంటం హార్డ్ వేర్ యాక్సెస్ ఉంటుంది
పరిశోధనలు, ఆవిష్కరణల కోసం కొత్త ఆల్గారిథమ్స్, క్రిప్టో గ్రఫీ అవసరం అవుతుంది.
దానికి అనుగుణంగా నిపుణులు అవసరం అవుతారు.
అందుకే అమరావతిలో క్వాంటం ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నాం
ప్రపంచవ్యాప్తంగా ఉన్న 35 క్యూఐసీలతో పాటు భారత్‌లో మొదటి క్యూఐసీ అమరావతిలో అందుబాటులోకి వస్తోంది.

**అమిత్ సింఘీ ఐబీఎం ప్రతినిధి**

అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా క్వాంటం రంగంలో నిపుణుల్ని తయారు చేసేలా శిక్షణ ఇవ్వనున్న వైసర్ సంస్థ.
2035 నాటికి 35 లక్షల మంది విద్యార్థులకు క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ.
క్వాంటం హార్డ్‌వేర్, సిమ్యులేటర్లు, టూల్ కిట్స్ సహా 10 వేల నిముషాల క్వాంటం హెచ్‌పీసీ కంప్యూటర్ క్రెడిట్స్ ఇచ్చేలా నిర్ణయం.
క్వాంటం రెడీవర్క్ ఫోర్సును తయారు చేసే లక్ష్యంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయనున్న వైసర్ సంస్థ
ఆధునిక టెక్నాలజీ ద్వారా అభివృద్ధి సాధించే విజన్ ఆంధ్రప్రదేశ్‌లో భారత్‌లోనూ కనిపిస్తోంది.
భారతీయుడిగా దీనిపట్ల నేను గర్విస్తున్నాను.
అమరావతిలో వైజర్ క్వాంటం ట్యాలెంట్ హబ్ ను ఆవిష్కరిస్తున్నాం
సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ద్వారా దశలవారీగా 35 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేలా కేంద్రం ఏర్పాటు చేస్తున్నాం.




వైసర్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారి అమరావతిలో ఈ ఎక్స్ లెన్స్ సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

**వరదాన్**

**వైసర్ సంస్థ ప్రతినిధి**

అమరావతి క్వాంటం కంప్యూటింగ్ ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుంది.
నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా ఆవిష్కృతం అవుతున్న తొలి క్వాంటం మిషన్ ఇది.
ఏఐ క్వాంటం రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతోనే వ్యూహాత్మక పెట్టుబడులు పెడుతున్నాం.

టీసీఎస్‌లో కూడా అంతర్గతంగా ఓ క్వాంటం హ్యాకథాన్ నిర్వహించాం. 50 ప్లస్ ప్రాజెక్టు ఏరియాస్ ను గుర్తించాం
ఔషధాల ఆవిష్కరణ, విద్యుత్ ఉత్పాదన సహా వివిధ రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు అవకాశం ఉంది టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ క్లౌడ్ సేవలు ఇవాల్టి నుంచే అందుబాటులోకి తీసుకువస్తున్నాం
ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వ రంగ సంస్థలు, విద్యా సంస్థలు పరిశోధకులకు వీటిని అందుబాటులో ఉంటుంది

**హారిక్ టీసీఎస్ ప్రతినిధి**

అమరావతి క్వాంటం వ్యాలీకి 15 భాగస్వామ్య సంస్థలతో కుదిరిన ఎంవోయూలు
క్వాంటమ్ కంప్యూటింగ్, అల్గారిథమ్స్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, సెక్యూరిటీ, క్వాంటం సెన్సింగ్, క్వాంటం బయో ఫౌండ్రీ రంగాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు
ఒప్పందం చేసుకున్న ఐక్యూ లీప్, ట్రై క్వాంటా ల్యాబ్స్, క్యూబిట్ ఫోర్స్, ఎస్ఆర్ఎం, క్వాంట్ ఫోకస్ ల్యాబ్స్ సహా పలు సంస్థలు
అత్యధికంగా క్వాంటం హార్డ్‌వేర్ అభివృద్ధికి 6 సంస్థలతో అవగాహనా ఒప్పందం
ఎంవోయూలతో రాష్ట్రం నుంచే క్వాంటం సెన్సింగ్ రంగంలో ప్రత్యేక పరిశోధనలు
హెల్త్‌కేర్ అప్లికేషన్లు, డిఫెన్స్, ఏరోస్పేస్ అవసరాలకు స్వదేశీ క్వాంటమ్ టెక్నాలజీకి రూపకల్పన
నేషనల్ క్వాంటమ్ మిషన్‌కు అనుగుణంగా హార్డ్‌వేర్ తయారీ
శాటిలైట్ ఆధారిత క్వాంటం సెక్యూర్ కమ్యూనికేషన్ అభివృద్ధి
అమరావతిలో క్వాంటమ్ రిఫరెన్స్ – రీసెర్చ్ ఫెసిలిటీ ఏర్పాటు
ఎంవోయూలతో యువతకు దక్కనున్న క్వాంటమ్ నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

## కేంద్ర సహకారంతో

# 20 నెలల్లో అనేక విజయాలు

**- రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయి**
**- లాభాల బాటలోకి విశాఖ స్టీల్ ప్లాంట్**
**- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కేంద్ర బడ్జెట్‌ను ప్రజల్లోకి తీసుకెళుతున్నామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ 2026-27పై మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ కాదని, రాజకీయాలు పక్కనపెట్టి 140 కోట్ల మంది భారతీయుల కోసం బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని స్పష్టం చేశారు. 2014కు ముందు ప్రపంచంలో అత్యంత బలహీ న దేశాల్లో భారత్ ఒకటిగా ఉండేదన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఇప్పుడు నాలుగో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిం దని పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశపెట్టారని తెలిపారు. 7 శాతం వృద్ధి రేటు సాధించేందుకు తయారీ రంగంపై ప్రధానంగా దృష్టి పెట్టా రని అన్నారు. ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించేందుకు ఏపీకి కేంద్రం సహకరిస్తుందని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహి స్తున్నామని.. ప్రపంచ దేశాలు భారత్‌తో కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. గతంలో దేశవ్యాప్తంగా 74 ఎయిర్‌పోర్టులు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 164కు పెంచా మని చెప్పారు. విమానాల తయారీకి బడ్జెట్‌లో అవకాశాలు కల్పిం చామని తెలిపారు. ఏపీలో తాగునీటి అవసరాల కోసం రూ.840 కోట్లు కేటాయించారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం రూ.13 వేల కోట్లు కేంద్రం కేటాయించిందని పేర్కొన్నారు. విశాఖ రైల్వే జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 52 ఎకరాల భూమి కేటాయించిం దని, పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చెప్పారు. 2026 బడ్జెట్‌లో ఏపీకి అనేక కేటాయింపులు జరిగాయన్నారు.

ఏపీలో నూతన రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.10,134 కోట్లు ప్రకటించా రని, అమరావతి కోసం రూ.1,120 కోట్లు కేటాయించారని వివరించారు. అమరావతిలో ఇప్పుడు 24 గంటలూ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర సహకారంతోనే గత 20 నెలల్లో కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. ఈ విజయాలు మరో 20 సంవత్సరాలు కొనసాగాలని ఆకాంక్షిం చారు. 'పండ్లు కాసే సమయంలో కసాయి వాడికి అప్పగించవద్దు' అని అన్నారు. రాష్ట్రానికి బలమైన పునాదులు పడుతున్నాయని వ్యాఖ్యానించారు. గతంలో రాజధాని అంటే చెప్పుకోలేకపోయా మన్నారు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసేందుకు కేంద్రం నిధులు ఇస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కృషితో విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.13 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందన్నారు. ఇటీవల జనవరిలో విశాఖ స్టీల్ ప్లాంట్ తొలిసారిగా రూ.52 కోట్ల లాభాలు సాధించిందని హర్షం వ్యక్తం చేశారు.

# జగన్‌కు జంగిల్‌రాజ్ అవార్డ్ ఇవ్వాలి

**- ఆటవిక రాజ్యానికి ఆయన పాలనే నిదర్శనం**
**- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో గత ఐదేళ్లు ఆటవిక రాజ్యం ఎలా ఉంటుందో చూపించిన జగన్‌కు జంగిల్‌రాజ్ అవార్డు ఇవ్వాలని ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆటవిక రాజ్యంతో పార్టీ కార్యాలయాలు, దేవాలయాల మీద జగన్ దాడులు చేయించాడు. బూతులు తిట్టి రెచ్చకొట్టి తన్నులు తిన్న వారి పరామర్శకు వెళుతూ విద్వేషాల వెనుక తానే ఉన్నానని చాటుకుంటున్నాడని మండిపడ్డారు. తెనాలిలో బ్లేడ్ బ్యాచ్ పరామర్శకు వెళ్లి తాను అలాంటి వారినే ప్రోత్సహిస్తాననే సందేశమిచ్చాడు. బూతుల వల్లే 151 నుంచి 11కి వైసీపీ పడిపోయిందిలి. గంట, అరగంట అంటూ నిస్సిగ్గుగా మాట్లాడిన వారికి, చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన వారికి మంత్రి పదవులు ఇచ్చాడు. మంత్రులుగా చేసినా ప్రజా ప్రయోజనాల పట్టించుకోకుండా అక్రమ సంపాదనపై పడిన చెత్త నాయకులే జగన్‌కు కీలకం. తెలుగుదేశం నేతలపై హత్యాయత్నం చేసిన తురకా కిషోర్‌కు మున్సిపల్ చైర్మన్ పదవి ఇచ్చారు. వైసీపీ ఇకనైనా బుద్ధి తెచ్చుకోకుంటే అథ పాతాళానికి పడిపోవడం ఖాయం. బాబాయ్‌ని హత్య చేయించి 18 గంటలు ప్రయాణం చేసిన తరహాలోనే నిన్న 25 కిలోమీటర్ల దూరానికి గంటల పాటు ప్రయాణించాడని విమర్శించారు.

# సురక్షిత నీటితో సురక్షితంగా ఆరోగ్యం

**- మంత్రి నిమ్మల రామానాయుడు**
**- అమరజీవి జలధారకు శంకుస్థాపన**



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గంలో అమరజీవి జలధార పథకం కింద రూ.63 కోట్లతో సురక్షిత తాగునీటి సరఫరా పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ నేరుగా సురక్షిత తాగునీరం దించేలా వేడంగి గ్రామంలో పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజ్జేశ్వరం నుంచి నేరుగా పాలకొల్లు నియోజకవర్గ గ్రామీణ ప్రజలకు శుద్ధిచేసిన తాగునీరు అందిస్తాం. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా, సుఖ సంతోషాలతో ఉండాలన్నదే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఆశయం. జగన్ ఐదేళ్ల పాలనలో జలజీవన్ పథకం కింద కేంద్రం నుంచి వచ్చిన నిధులను కూడా సరిగ్గా ఖర్చుపెట్టకపోగా రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయారు. గోదావరి డెల్టా తాగునీటి అవసరాలను గుర్తించి ముగిసిన జలజీవన్ పథకం గడువు 2027 వరకు పొడిగించినందుకు ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడు జగన్. అధికారం దక్కలేదనే పగతో రగిలిపోతూ రప్పా, రప్పా సంస్కృతితో వైసీపీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. జగన్ కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చు రేపి గొడవలు పెట్టాలని చూస్తున్నాడు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే తమ పిల్లలకు భవిష్యత్తు ఉండదని, ప్రజలు భయ భయపడిపోతున్నారు.. ధ్వంస పాలన క్రెడిట్ జగన్‌ది అయితే.. విజనరీ క్రెడిట్ చంద్రబాబుది. అభివృద్ధి సంక్షేమం ప్రధాన అజెండాగా చంద్రబాబు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు.

# ఉనికి కోసమే జగన్ యాత్రలు

- **ఇద్దరు యువకుల మృతి బాధాకరం**
- **వారి మరణాలకు నైతిక బాధ్యత వహించాలి**
- **హంతకులు, డ్రగ్స్ మాఫియాకు పరామర్శలు**
- **'దండు పాళ్యం' ముఠా కన్నా ఘోరం వైసీపీ కార్యకర్తలు**
- **కల్తీ లడ్డును డైవర్ట్ చేసేందుకే రెచ్చగొట్టే వ్యాఖ్యలు**
- **ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ ధ్వజం**



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి చేస్తున్న పరామర్శ యాత్ర లు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాకుండా కేవలం నేరస్థు లను, అసాంఘిక శక్తులను కాపాడటానికేనని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ ధ్వజమెత్తారు. అధికారం ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లకుండా పరదాల చాటున దాక్కున్న ఆయన..ఇప్పుడు అధికారం కోల్పోయాక చట్టాన్ని ధిక్కరించిన వారి కోసం రోడ్లపైకి రావడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి తన యాత్రల్లో సామాన్యులను కాకుండా హంతకులు గంజాయి స్మగ్లర్లను, డ్రగ్ డీలర్లను పరామర్శించడం చూస్తుంటే ఆయన రాజకీయాలు ఎంతగా దిగజారాయో అర్థమవుతోంది. పల్నాడును వల్లకాడుగా మార్చిన పిన్నెల్లి వంటి హంతకులకు, యువత జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్ డీలర్ కొండారెడ్డికి, నకిలీ మద్యం కేటుగాళ్లకు జగన్ బాహాటంగా మద్దతు తెలపడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. తెనాలిలో బ్లేడ్ బ్యాచ్, గంజాయి నిందుతులను కలిసి వారిని 'మంచివారిగా' కీర్తించడం ద్వారా సమాజానికి ఆయన ఎలాంటి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. జగన్ యాత్రలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తు న్నాయి. కేవలం 20-30 కిలోమీటర్ల ప్రయాణానికి 7 గంటల పాటు ట్రాఫిక్‌ను స్తంభింపజేస్తూ ప్రజలకు నరకం చూపిస్తున్నారు. నిన్న జగన్ యాత్ర సందర్భంగా ఏర్పడిన ట్రాఫిక్ జామ్ వల్ల రాంబాబు, భార్గవ్ అనే ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. వారి మరణాలకు జగన్ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్నాడును 'వల్లకాడు'గా మార్చిన పిన్నెల్లి వంటి హంతకులకు సంఘీభావం తెలపడం జగన్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట. మిర్చి రైతులను పరామర్శించే నెపంతో వెళ్లి, అక్కడ అల్లర్లు సృష్టించి రైతుల మిర్చి బస్తాలను వైసీపీ మూకలు దొంగిలించడం జగన్ మార్క్ రాజకీయాలకు నిదర్శనం. ప్రకాశం జిల్లాలో మహిళా రైతులపై వైసీపీ రౌడీలతో దాడులు చేయించి, పొగాకు బస్తాలను ధ్వంసం చేయడం జగన్ అరాచక త్వానికి పరాకాష్ట. అనంతపురంలో తనపై దాడి జరిగిందంటూ హెలికాప్టర్ డ్రామాలు ఆడి పోలీసులను బద్నాం చేసే ప్రయత్నం అభాసుపాలైందని విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడి అసెంబ్లీ లో గొంతు వినిపించాల్సిన 'టీం 11' (వైసీపీ ఎమ్మెల్యేలు) ప్రజా ధనాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ సభకు రాకుండా తప్పిం చుకుంటున్నారని మండిపడ్డారు. కల్తీ లడ్డు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే అంబటి రాంబాబు, జోగి రమేష్ వంటి నేతలను రెచ్చగొట్టి జగన్ కుట్రపూరిత రాజకీయం చేస్తున్నారని ధ్వజమెత్తా రు. రాష్ట్రంలో గత ఐదేళ్ల 'రావణ కాష్టం' వంటి అరాచక పాలన ముగిసి.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రజలు ఇప్పు డిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారు. ఓటమిని జీర్ణిం చుకోలేక ప్రజలను మభ్యపెట్టడానికి 'పరామర్శ యాత్రలు' రాష్ట్రం లో మళ్ళీ అశాంతిని రేపుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పరామర్శలు ప్రజా హితం కోసం కాదు, కేవలం నేరస్థులను వెనకేసుకురావడానికేనని ధ్వజమెత్తారు. ఒక దళితుడి ని కిడ్నాప్ చేసి కిరాతకంగా చంపిన గుండాలకు జగన్ అండగా నిలబడటం ఆయన నైజానికి నిదర్శనం. వైసీపీ కార్యకర్తల తీరు 'దండు పాళ్యం' ముఠా కంటే హీనంగా తయారైందని, ఈ రాజకీయ డ్రామాలను ప్రజలు నమ్మవద్దని సూచించారు.

# మార్చిలో ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహణ
- ఏపీ, తెలంగాణ యువత సద్వినియోగం చేసుకోవాలి
- రిక్రూట్ అధికారి, వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ

*గుంటూరు(చైతన్యరథం): భారత వాయుసేన (ఇండియన్ ఎయిర్ ఫోర్స్)లో "అగ్నివీర్ - వాయు"గా భర్తీ చేసేందుకు ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీని మార్చి నెలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాల యం ప్రాంగణంలో నిర్వహించబోతున్నట్లు ఏపీ, తెలంగాణ రాష్ట్రా ల భర్తీ అధికారి, సికింద్రాబాద్ 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ కమాండింగ్ ఆఫీసర్ అయిన వింగ్ కమాండర్ షేక్ యాకుబ్ అలీ తెలిపారు. శుక్రవారం ఆయన సచివాలయంలో సీఎస్ కె.విజయా నంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మన రెండు తెలుగు రాష్ట్రాల యువతకు భారతీయ వాయుసేనలో జాయిన్ అవ్వడానికి ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ద్వారా అదనపు అవకాశాన్ని కల్పిస్తు న్నట్టు తెలిపారు. దానికి ఛీఫ్ సెక్రటరీ తమవంతు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా కలెక్ట ర్, స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, సీఈవోకు దీని గురించి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వింగ్ కమాం డర్ షేక్ యాకూబ్ అలీ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌తో విశ్వవిద్యాలయ ప్రాంగ ణంలో ఓపెన్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించడానికి అనుమతి కోరామని, దానికి వాళ్లు వెంటనే అంగీకరించారని చెప్పారు. ఇంటర్, తత్సమాన విద్యార్హతలు (పాలిటెక్నిక్, ఐటీఐ) గల విద్యార్థిని, విద్యార్థులు "అగ్నివీర్ -వాయు"గా భారత వాయుసేనలో చేరవచ్చని చెప్పారు. 17 1/2 సంవత్సరాల నుంచి 21 సంవత్స రాల వయసు ఉన్న వారు అర్హులని తెలిపారు. చిన్న వయసులోనే దేశానికి సేవచేసే అవకాశం లభిస్తుందని, దీనిని యువత అందిపు చ్చుకోవాలని చెప్పారు. పూర్తి వివరాలను త్వరలోనే నోటిఫికేషన్ ద్వారా వెల్లడిస్తామని తెలిపారు.*

# చెత్త కేంద్రాలతో పంచాయతీలకు ఆదాయం

- స్వచ్ఛాంధ్రే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- పొడి చెత్తకు విలువ కట్టి నిత్యావసరాలు
- చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- చెన్నూరులో జెండా ఊపి స్వచ్ఛ రథం



చెన్నూరు/కమలాపురం(చైతన్యరథం): చెత్తపై జగన్ పన్ను వేసి వేధిస్తే.. తమ ప్రభుత్వం చెత్త ద్వారా సంపద సృష్టించి ప్రజలకు ఆదాయం మార్గం చూపించామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డితో కలిసి మంత్రి సవిత శనివారం ప్రారం భించారు. అనంతరం చెన్నూరులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర లక్ష్యంతో ఏపీని పరిశుభ్రంగా ఉంచాల న్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. దేశంలోనే ఏపీని అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలనేది ఆయన సంకల్పమన్నారు. 2014-19లోనే ఏపీలో ప్రతి గ్రామంలోనూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేశారు. తరవాత వచ్చిన జగన్ ఆ కేంద్రాలను మూలన పడేశారని మండిపడ్డారు. చెత్తపై పన్ను వేసిన ఘనత జగన్‌దే. 2019లో అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టించేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. మూలనపడిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చారు. గ్రీన్ అంబా సిడర్ల చేత ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరి స్తున్నారు. తడి చెత్తతో సేంద్రీయ ఎరువులు సేకరించి, రైతులకు విక్రయిస్తూ పంచాయతీలకు ఆదాయం మార్గం చూపారు. పొడి చెత్తను సైతం రీ సైక్లింగ్ చేస్తూ ఆదాయ వనరుగా మార్చారని వివరించారు.

**పొడి చెత్తకు నిత్యావసర వస్తువులు**

గ్రామాల్లో ఇంటింటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పాత పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బా లు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పొడి చెత్త సేకరణకు స్వచ్ఛ రథాలను కూటమి ప్రభుత్వం ప్రారం భించిందని వెల్లడించారు. ఈ రథాల ద్వారా పొడి చెత్తను కేజీల రూపంలో తీసుకుని, వాటికి విలువ కట్టి, 20 రకాల నిత్యావసర వస్తువులను ప్రజలకు అందజేస్తున్నామన్నారు. కిలో ప్లాస్టిక్ విలువను రూ.20లుగా నిర్ణయించామన్నారు. ఇళ్లలో పనికిరాని పొడి చెత్తకు విలువకట్టి నిత్యావసర వస్తువులు అందజేస్తున్నామని తెలిపారు. చెత్తకు కూడా విలువ కట్టి, ఆదాయ వనరుగా మార్చిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. అంతకుముందు స్వచ్ఛ రథాన్ని ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్యరెడ్డి నడపగా, మంత్రి సవిత పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సేకరించిన చెత్తకు మంత్రి సవిత నిత్యావసర వస్తువులు అందజేశారు. అనంతరం చెన్నూరు చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో కలియ తిరిగారు. అక్కడ సేంద్రీయ ఎరువు తయారీ విధానాన్ని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణా చైతన్యరెడ్డితో కలిసి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ చరిత్రను మలుపు తిప్పే ఈ రోజుకు


# మనం సాక్షులం!

*ప్రపంచ దేశాల మధ్య అగ్రరాజ్య/ఆధిపత్య హోదాను నిర్ణయించే స్థాయికి ఒక టెక్నాలజీ చేరుకుంటోంది. ప్రస్తుతం అమెరికా, చైనా, ఐరోపా దేశాలు అందులో పైచేయి సాధించడానికి బిలియన్ల డాలర్లను ఖర్చు చేస్తున్నాయి.*

*క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తు కాదు... అది వర్తమానం. ఈ రంగంలో ఇప్పుడు పెట్టుబడి పెట్టని దేశాలు రేపు వెనుకబడిపోతాయి. ఈ రోజు మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సమస్యలు - వాతావరణ మార్పులు, వ్యాధి నివారణ, సైబర్ భద్రత, కృత్రిమ మేథస్సు అభివృద్ధి... ఇవన్నీ సాంప్రదాయిక కంప్యూటర్ల సామర్థ్యాలను మించిపోయాయి. క్వాంటం కంప్యూటర్లు సెకన్లలో పరిష్కరించగల సమస్యలకు సాధారణ కంప్యూటర్లకు వేల సంవత్సరాలు పట్టవచ్చు. ప్రపంచం ఇప్పుడు నాల్గవ పారిశ్రామిక విప్లవం మధ్యలో ఉంది. ఈ విప్లవంలో క్వాంటం టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది. సాంప్రదాయిక కంప్యూటింగ్ పరిమితులను అధిగమించి, మానవాళికి అపూర్వమైన సామర్థ్యాలను అందించే శక్తి క్వాంటం టెక్నాలజీకి ఉంది.*

*ఈ పోటీలో భారతదేశం వెనుకబడకూడదు. క్వాంటం టెక్నాలజీలో ఆధిపత్యం 21వ శతాబ్దపు ఆర్థిక, వ్యూహాత్మక శక్తిని నిర్ణయిస్తుంది. భారతదేశం ఇప్పటికే 'నేషనల్ క్వాంటం మిషన్' కింద గణనీయ పెట్టుబడులు పెడుతోంది.*

*టెక్నాలజీ ప్రపంచం ఇప్పుడు 'బిట్స్' నుంచి 'క్విబిట్స్' వైపు పయనిస్తోంది. ఒకప్పుడు ఐటీ రంగంలో భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టిన ఘనత మన తెలుగు నేలకు ఉంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో అమరావతి వేదికగా 'క్వాంటం విప్లవం' మొదలైంది. అమరావతి క్వాంటం వ్యాలీ*




*కేవలం ఒక భవన సముదాయం కాదు... అది భారతదేశపు రేపటి భద్రతకు, ఆర్థిక ప్రగతికి, ఆధిపత్యానికి పునాది.*

*చైనా ఇప్పటికే సురక్షిత క్వాంటం కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ముందంజలో ఉండగా, అమెరికాలోని గూగుల్ (Willow చిప్), ఐబీఎం (IBM) వంటి సంస్థలు శక్తివంతమైన ప్రాసెసర్లను అభివృద్ధి చేస్తున్నాయి.*

*?IBM, TCS మరియు L&T వంటి దిగ్గజ సంస్థల సహకారంతో 133-క్విబిట్ (133-నబిఎఠ్) సామర్థ్యం గల క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. పురుడుపోసుకుంటున్న అమరావతిని పూర్తిస్థాయి ఎకో సిస్టమ్ 'క్వాంటం వ్యాలీ'గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారు. దేశ లక్ష్యాన్ని (జాతీయ మిషన్) బాధ్యతగా తీసుకుని భుజానికెత్తుకున్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నట్లే.. నాటి సైబరాబాద్ మయుడు, నేడు దేశ క్వాంటం వ్యాలీ శిల్పిగా పనిచేస్తున్నారు.*

*ఈ రోజు, ఫిబ్రవరి 7, 2026న పునాది వేస్తున్న భారతదేశ తొలి క్వాంటం హబ్ ప్రాజెక్ట్, అమరావతిని సింగపూర్, బోస్టన్ వంటి గ్లోబల్ టెక్ హబ్స్ సరసన నిలబెట్టనుంది.*

*పూర్తిస్థాయి క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి వస్తే, రాష్ట్రం గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్లకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుంది. పారిశ్రామికంగానే కాకుండా, సామాన్యుల జీవితాల్లో కూడా ఈ మార్పు రానుంది. కచ్చితమైన వాతావరణ అంచనాలు, వేగవంతమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు దీని ద్వారా సాధ్యమవుతాయి. ఈ సంకల్పంలో ప్రభుత్వం మరియు ప్రైవేట్ రంగం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం. అంతర్జాతీయ సహకారం, పరిశోధనా సంస్థలతో అనుసంధానాలు కీలకం. దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళిక మరియు స్థిరమైన నిధుల కేటాయింపు తప్పనిసరి. ఐటీ విప్లవంలో మనం సాధించిన విజయాన్ని 'క్వాంటం' రంగంలోనూ పునరావృతం చేయాల్సిన సమయం ఇది. అమరావతి వ్యాలీ ఈ దిశగా వేస్తున్న వేగవంతమైన అడుగు, భారత్‌ను గ్లోబల్ టెక్ లీడర్‌గా నిలబెట్టడం ఖాయం.*

*క్వాంటం ద్వారా అణు సిమ్యులేషన్ నుండి బీటలు వారని సైబర్ కోట వరకు వందలాది సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చు. కానీ ఆయా రంగాల్లో నైపుణ్యం ఉండాలి. మన బలం మన జీన్స్. స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్) లో మనం నిష్ణాతులం. పది తరువాత ఇంటర్లో నీట్, జేఈఈ వేలం వెర్రి అనుకోవచ్చు. ఐఐటీ, మెడికల్ సీట్లు అందరికీ రాకపోవచ్చు. కానీ ఆ సబ్జెక్టులలో పునాది గట్టిగా పడుతోంది. అదే మన బలం. ప్రపంచం మన దగ్గరికి వస్తుంది. ఈ రోజు ప్రపంచ దిశను మార్చి అమరావతి వైపు అడుగులు వేసేలా చేస్తున్న చారిత్రాత్మకమైన రోజు.*

# గోల్డెన్ అవర్‌కు గోల్డెన్ రెస్పాన్స్

●కూటమి ప్రభుత్వంలో 108 సేవల్లో చారిత్రక మార్పు

●108 ఎమర్జెన్సీ సేవల్లో వేగం

●9 నెలల్లో 10,584 అత్యవసర సేవలు

●2019-24 మధ్య కాలంతో పోలిస్తే 45 రెట్లు పెరుగుదల




అమరావతి (చైతన్యరథం): ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 108 అంబులెన్స్ సేవలను పూర్తిగా ఆధునికీకరించి గోల్డెన్ అవర్‌కు గోల్డెన్ రెస్పాన్స్ అందిస్తోందని ప్రభుత్వం వెల్లడించింది. గత ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన 108 సేవలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గణనీయంగా మెరుగుపడ్డాయని, గోల్డెన్ అవర్ సేవలు ఏకంగా 45 రెట్లు పెరిగాయని అధికార వర్గాలు వెల్లడించాయి. అత్యవసర వైద్య సేవల్లో వేగం, నాణ్యత పెంచే దిశగా తీసుకున్న చర్యల ఫలితంగా గత తొమ్మిది నెలల కాలంలో మొత్తం 10,584 ఎమర్జెన్సీ సేవలను విజయవంతంగా అందించినట్టు పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల మధ్య తేడా లేకుండా ప్రజలకు సమయానికి వైద్య సహాయం అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 731 ఆధునికీకరించిన అంబులెన్సులను అందుబాటులో ఉంచినట్లు పేర్కొంది.

వైసీపీ ప్రభుత్వ పాలనలో 108కు ఫోన్ చేస్తే కనీస స్పందన కూడా లేకపోవడం, గంటల తరబడి అంబులెన్స్ రాని పరిస్థితులు సాధారణంగా ఉండేవని అధికారులు గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిందని, పట్టణ ప్రాంతాల్లో సగటున 18 నిమిషాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 22 నిమిషాల్లో, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో అంబులెన్సులు ఘటనా స్థలానికి చేరుకునేలా వ్యవస్థను పటిష్టం చేశామని వివరించారు. కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి కాల్‌ను తప్పకుండా అటెంప్ట్ చేసే విధానాన్ని అమలు చేస్తూ... గోల్డెన్ అవర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 108 అంబులెన్సుల్లో కెమెరాలను అమర్చి ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను మరింత ఆధునికీకరించినట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. అంబులెన్స్‌లో ఉన్న రోగి పరిస్థితిని ప్రత్యక్షంగా వైద్యులు పరిశీలించి, ఆసుపత్రికి చేరకముందే నిమిషాల వ్యవధిలో అవసరమైన వైద్య సూచనలు అందేలా ఈ సాంకేతిక వ్యవస్థ ఉపయోగపడుతోందని చెప్పారు. దీనివల్ల ప్రాణాపాయం ఉన్న కేసుల్లో కీలక నిర్ణయాలు వేగంగా తీసుకునే అవకాశం లభిస్తోందని తెలిపారు. గతంలో 108 సేవల్లో సిబ్బంది కొరత కారణంగా సేవలు ప్రభావితమయ్యాయని, ప్రస్తుతం పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించి వ్యవస్థను బలోపేతం చేసినట్టు అధికారులు వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలు, పాము కాట్లు వంటి అనుకోని ఘటనల్లో గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని, గంటలోపే బాధితుడిని ఆసుపత్రికి చేర్చగలిగితే గాయాల తీవ్రత తగ్గడంతో పాటు ప్రాణాలు కాపాడే అవకాశం గణనీయంగా పెరుగుతుందన్నారు. ప్రజల ప్రాణరక్షణే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని... అదే దిశగా 108 అంబులెన్స్ సేవలను నిరంతరం మెరుగుపరుస్తూ ప్రజలకు విశ్వసనీయమైన అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో కలుషిత ఆహారం

●బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే శిరీషాదేవి

●సత్వర వైద్యసేవలు చేపట్టాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు



రంపచోడవరం (చైతన్యరథం): ఆశ్రమ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవశ్యకత ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. దేవరపల్లి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారంతో అస్వస్థత చెందిన విద్యార్థులను శనివారం రంపచోడవరం ప్రాంతీయ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటిడిఎ పథక నిర్వహణ అధికారి బచ్చు స్మరణరాజుతో కలిసి ఆమె వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇప్పటికే అస్వస్థతకులోనై వాంతులు, జ్వరం, విరోచనాలుతో బాధపడుతున్న 71 మంది విద్యార్థులకు దగ్గరుండి పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు. ఉదయం వారికి పెట్టిన అల్పాహారం, మధ్యాహ్నం పెట్టిన భోజనంపై ఆరా తీసారు. ఉదయం పెట్టిన ఇడ్లీలో పెట్టిన చట్నీ బొంబాయి చట్నీలో లోపాలు ఉన్నాయా లేక మధ్యాహ్నం పెట్టిన కూర పప్పు క్యాబేజీలో లోపాలు ఉన్నాయా అనేది తేలాల్సి ఉంది. ఇదిలా ఉండగా అస్వస్థతకు లోనైన విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శిరీషదేవి అధికారులను ఆదేశించారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : అచ్చెన్నాయుడు

●ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



నిమ్మాడ (చైతన్యరథం): ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల కింద మౌలిక సదుపాయాల కల్పన కోసం చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో పంచాయితీ రాజ్, APSIDC శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. మార్చి నెలాఖరులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తిచేయాలని, చేపడుతున్న ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లినా మట్టి రహదారులు కనిపించకూడదని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో సీసీ రహదారులు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్య గ్రామాల్లో ఇప్పటికే పూర్తైన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు అన్నింటినీ మార్చిలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఇంకా పూర్తికాని పనులు ఉంటే అవి కూడా తక్షణమే పూర్తి చేయాలని అన్నారు. అవసరమైతే ప్రత్యేక సిబ్బందిని నియమించి యుద్ధప్రాతిపదికన సీసీ, బీటీ, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలన్నారు. MGNREGS స్థానంలో VBGRAMG పథకం అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, MGNREGS కింద చేపట్టిన పనులన్నీ కూడా మార్చిలోగా పూర్తి చేయాలని తెలిపారు. అలాగే స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (SASCI) పథకం కింద చేపడుతున్న బీటీ రహదారుల నిర్మాణంలో పెండింగ్ ఉంటే వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం నిరంతరం పని చేస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కొత్తగా రెండు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. సంతబొమ్మాళి మండలం వాడ్రాడ, కొండపేట ప్రాంతాల్లో రెండు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. అలాగే మదనగోపాల సాగరం ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు. వైసీపీ పాలనలో ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని, ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన వల్ల ఇరిగేషన్ వ్యవస్థ గాడి తప్పిందని మంత్రి విమర్శించారు. కార్యక్రమంలో అధికారులు సుధాకర్, వీరన్నాయుడు, రామకృష్ణ, సూర్యప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల నిర్వహణ ఒక పవిత్రమైన బాధ్యత : ఎంపీ శ్రీ భరత్



విశాఖపట్నం (చైతన్యరథం): సమాజం ఎన్నో మార్పులు చవిచూస్తున్నప్పటికీ మన పూర్వికుల నుంచి వస్తోన్న ఆధ్యాత్మిక విలువలను, భక్తిభావాన్ని ఎప్పటికీ నిలిపి వుంచేవి మన దేవాలయాలేనని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా వుందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పిలుపునిచ్చారు. విశాఖ ఉత్తర నియోజకవర్గంపరిధిలోని న్యూకాలనీ శ్రీలక్ష్మి గణేష్ దేవస్థానం, అలాగే సీతమ్మపేట శ్రీదుర్గా గణపతి దేవస్థానా లలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు...ఆలయ సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో దేవాదాయ ధర్మాదాయశాఖ సిబ్బంది, పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ కు ఘనంగా స్వాగతం పలికారు... స్వామిదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకారాన్ని ఇరు చోట్లా వేడుకగా నిర్వహించారు...న్యూకాలనీ శ్రీలక్ష్మి గణేష్ దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా దువ్వి కాళీప్రసాద్‌తో సహా తొమ్మిది మంది నూతన ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే సీతమ్మపేట శ్రీదుర్గా గణపతి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా నమ్మి రవికుమార్‌తో సాహా తొమ్మిది మంది ధర్మకర్తలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి భరత్ మాట్లాడుతూ... అనాదిగా వస్తోన్న మన ఆచార వ్యవహారాలకు, దేవాలయ వ్యవస్థకు వున్న గౌరవ మర్యాదలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ఆలయాల్లో దూప, దీప నైవేద్యాలకు ఏమాత్రం లోటు రాకుండా చూసుకోవాలని, భక్తుల మనోభావాలకు పెద్దపీట వేస్తూ దైవచింతనను పెంచే విధంగా ధర్మకర్తల మండలి బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఆయిల్స్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, టిడిపి విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, ఉత్తర నియోజకవర్గ కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్రతో విద్యాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి



పోలాకి (చైతన్యరథం): అక్షరాలతోనే సమాజ భవిష్యత్తును మార్చవచ్చని ఎమ్మెల్యే బగ్గురమణ మూర్తి అన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలాకి మండలం, కత్తిరివానిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. అక్షర ఆంధ్ర ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెరిగి, వారి ఆలోచనా విధానం మరింత విస్తృతమవుతుందని అన్నారు. విద్య అనేది వ్యక్తి జీవితానికే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా పునాది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జ్ఞానం, నైపుణ్యాలతో బలంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గుఅర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు, ఎంపీడీవో, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల దిశగా రైతులు ఆలోచనలు చేయాలి

**•రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి**



కురుపాం (చైతన్యరథం): రైతులు సంఘాలుగా ఏర్పడాలని, మరింత ఆదాయం పెరిగేలా, అధిక ఆదాయం వచ్చే దిశగా రైతులు గ్రామాలను, జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్థికంగా చేయూతనిస్తుందని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం కురుపాం మండలం రస్తకుంటుభాయి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'కిసాన్ మేళా' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులందరూ ఒకచోట చేరి, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధిపై చర్చించుకునే వేదిక కిసాన్ మేళా అని గుర్తుచేశారు. ఇతర గ్రామాలతో పాటు జిల్లా, రాష్ట్రం, దేశంలో వ్యవసాయ రంగంలో జరిగే మార్పులు, సాధించిన విజయాలపై తెలుసుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. రైతు బజార్లు, వరి, మొక్కజొన్న పంటలకు మద్దతు ధర, జీడి మామిడిని కొనుగోలు చేయడానికి వాల్యూయాడెడ్ ఫ్యాక్టరీని పెట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందుల్ని ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా మీ గ్రామంలోనే అందించేలా ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యవసాయంలో సహాయం చేయడానికి ఆర్ఎస్కెలలో మీకోసం ఒక అగ్రికల్చర్ అసిస్టెంట్ని నియమించిందని, విత్తనాలని సబ్సిడీ మీద ఇస్తోందని చెప్పారు. మందుల పిచికారీ కొరకు డ్రోన్లను తీసుకొచ్చిందని, తద్వారా రోజుల్లో జరిగే పనిని కేవలం గంటల వ్యవధిలో చేస్తుందని అన్నారు. అలాగే రైతుల కొరకు ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, టిల్లర్స్ ఇస్తున్నారని, ఐటీడీఏ ద్వారా అనేక పరికరాలు గతంలో ఇచ్చామని, ఇలా ప్రభుత్వం నుంచి అడుగడుగునా సహాయం ఉందని కలెక్టర్ గుర్తుచేశారు. కురుపాం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ... నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కిసాన్ మేళా కార్యక్రమంలో చెప్పారు. శాస్త్రవేత్తలు సూచించిన పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి, మెరుగైన రాబడి సాధించవచ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, రైతులందరూ వీటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ వంటి కార్యక్రమాల్లో ముందుగా స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రైతుల కోసం అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ వంటి పథకాలతో పాటు విత్తనం నుంచి పంట విక్రయాల వరకు ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్న సంగతిని ఆమె గుర్తుచేశారు.

# వైసీపీ చేసిన తప్పులు మేము సరి చేస్తున్నాం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): గత వైకాపా పాలకులు అన్ని వ్యవస్థలు, సంక్షేమ పథకాల్లో చేసిన తప్పులను ప్రస్తుతం తాము సరి చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 1వ డివిజన్ సుబ్బారావు పేటలోని సచివాలయం వద్ద ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు సత్వర పరిష్కారం కోసం నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బంది, పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 1వ డివిజన్లో ఇప్పటి వరకు రూ. 80,00,000 అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, మరో రూ. 80,00,000 అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయన్నారు. ప్రజల అర్జీలు విని, స్వర్ణ వార్డు వ్యవస్థ ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. "స్వర్ణ వార్డు - మన బంగారు కుటుంబాల్లా మెరుస్తున్నాయన్నారు. గత పాలకులు ఎన్నికల సమయంలో ఓట్లు కోసం దొంగ పట్టాలు ఇచ్చారని ఆరోపించారు. వాటిని తాము సరి చేసి అర్హులకు మంచి స్థలాలు, టిడ్కో ఇళ్లు త్వరలోనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అలాగే త్వరలోనే అర్హులకు పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

**సంక్షేమ హామీలు :**

గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అన్నారు. పెన్షన్ల పెంపు కొత్త పెన్షన్లు, ఇంటి పెద్దవాడు మరణిస్తే తక్షణం గృహిణికి పెన్షన్ మంజూరు నియోజకవర్గంలో 400 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం ఒక్క కొత్త పెన్షన్ కూడా ఇవ్వలేదన్నారు. 2019-24లో పెన్షన్ కోల్పోయిన లిస్ట్ రివ్యూ చేసి అర్జీలు పైకి పంపామని, ముఖ్యమంత్రి త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఉచిత బస్సులు, దీపం పథకం వంటి పథకాలు అమలులో ఉన్నాయని, ప్రభుత్వం 2 సంవత్సరాలు పూర్తి కాలేదు కానీ అభివృద్ధి, సంక్షేమం విషయంలో వేగంగా పరిగెడుతున్నామని అన్నారు.

# ఎమ్మెల్యే ముప్పిడి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్



కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) మరియు తెలుగుదేశం పార్టీ కేడర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అందజేశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యను వాటిని తక్షణమే పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల శివరామ కృష్ణ, దాయన రామకృష్ణ, సూరపని చిన్ని, బేతిన నాయరాయణ, వేమగిరి వెంకట్రావు, సతీష్, గారపాటి వెంకట కృష్ణ, కాకర్ల శ్రీను, ఎరుబండి వెంకట్రావు, మద్దిపాటి సత్యనారాయణ, కొప్పాక విజయ కుమార్, వరిగేటి కాంతరాజు, జొన్న బాలకృష్ణ, కొక్కిరిపాటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యతోనే విజయం సాధ్యం

**• డ్రోన్ ఫెస్ట్లో ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): పాఠశాల దశలో విద్యార్థులు కష్టపడి చదివితేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, అలసత్వంగా సమయాన్ని వృథా చేస్తే జీవితాంతం బాధపడాల్సిన పరిస్థితి వస్తుందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు విద్యార్థులకు హితవు పలికారు. విజయవాడ గురునానక్ కాలనీ డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించిన డ్రోన్ ఫెస్ట్ విద్యార్థులు, సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన డ్రోన్లు, 3డీ ప్రింటర్తో రూపొందించిన బొమ్మలు, ఏఐ ఆధారిత రోబోట్లు తదితర ప్రాజెక్టులను స్కూల్ కరస్పాండెంట్ సూరపనేని నాగేశ్వరరావు, ఏలా మాజీ ప్రెసిడెంట్ సుంకర దుర్గప్రసాద్తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయా ప్రాజెక్టుల పనితీరును విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్ 44 సంవత్సరాలుగా చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ కొనసాగడం సామాన్య విషయం కాదన్నారు. డ్రోన్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు.

# శ్రీవారి లడ్డూ కల్తీ అంశంపై జనసేన ప్రాయశ్చిత్త దీక్ష

**• సంఘీభావంగా పాల్గొన్న ఎమ్మెల్యే కూన రవికుమార్**



ఆముదాలవలస (చైతన్యరథం): పట్టణంలో పవిత్ర తిరుమలలో శ్రీవారి లడ్డూ కల్తీ జరిగిందన్న ఆరోపణలపై సిట్ రిపోర్ట్ కల్తీ జరిగిందని నిర్ధారించినప్పటికీ క్షమాపణ చెప్పని గత వైసీపీ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ఛార్జ్ పేడాడ రామ్మోహన్రావు, ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ... కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక అయిన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రసాదంగా అందించే లడ్డూపై కల్తీ ఆరోపణలు రావడం అత్యంత బాధాకరమని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా గత వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. శ్రీవారి ప్రసాదం పవిత్రతను కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని, అలాంటి అంశాల్లో నిర్లక్ష్యం చోటుచేసుకోవడం క్షమించరాని నేరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విషయంలో పూర్తి స్థాయి విచారణ జరిపి సిట్ రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పేడాడ రామ్మోహన్రావు మాట్లాడుతూ... భక్తుల ఆవేదనకు ప్రతీకగా ఈ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టామని తెలిపారు. శ్రీవారి మహిమకు మచ్చ తెచ్చే ప్రయత్నాలను జనసేన పార్టీ ఎట్టి పరిస్థితుల్లో సహించదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస రమేష్ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీక్షకు మద్దతు తెలిపారు.

# ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన 50 వైసీపీ కుటుంబాలు



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన యాభై వైసీపీ కుటుంబాలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో టీడీపీలో చేరాయి. టీడీపీ సీనియర్ నాయకుడు పొదాల నాయుడు, జయరాజు, ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దళితులకు సమాన హక్కులు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. మొదటినుండి దళితుల పట్ల తెలుగుదేశం పార్టీకి మక్కువ ఎక్కువని పేర్కొన్నారు అలాగే నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండవీడు వైభవాన్ని భావితరాలకు తెలియజేస్తాం

- అద్భుతమైన నిర్మాణాలు... శిల్పకళ, చిత్రకళ, జలకళకు ప్రతీక కొండవీడు
- తొలిరోజు వేడుకలను ప్రారంభించిన కేంద్రమంత్రి పెమ్మసాని, మంత్రి ఆనం, ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, ఎమ్మెల్యేలు చదలవాడ, కన్నా లక్ష్మీనారాయణ, జీడీసీసీ ఛైర్మన్ మక్కెన
- ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు



చిలకలూరిపేట (చైతన్యరథం): రెడ్డిరాజుల ఏలుబడిలో ఆనాడే తెలుగు సాహిత్యం, చిత్రకళ, శిల్పకళ, యుద్ధ నైపుణ్యాలకు, శత్రు రక్షణకు ప్రధాన స్థావరంగా కొండవీడు కోట నిలిచిందని, ఇక్కడ చేసేది సామాన్య ట్రెక్కింగ్ కాదని, మన చరిత్రతో సంభాషిస్తూ, మన పూర్వీకులతో కలిసి అడుగులు వేయడం అని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కొండవీడు ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఉత్సవాలకు ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఆయన అతిథులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక శాసనసభ్యులు, మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి కొండవీడు ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ఉత్సవాలకు విచ్చేసిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటికి అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉత్సవాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికపై నుంచి వారు ప్రసంగించారు.

**తెలివైన ప్రణాళికలు, దూరదృష్టి నిర్మాణాలకు ప్రతీకలు కొండవీడు నిర్మాణాలు : కేంద్రమంత్రి పెమ్మసాని**

కొండవీడు వైభవానికి ఎంతో విశిష్టత ఉందని, తెలివైన ప్రణాళికతతో దూరదృష్టితో ఇక్కడి నిర్మాణాలున్నాయని పెమ్మసాని ప్రశంసించారు. శత్రు రక్షణతో పాటు, జలసంరక్షణ చర్యలకు కొండవీడు కేంద్రంగా నిలవడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. కొండపైన ఎప్పుడూ నీరు ఉండేలా మూడు చెరువుల నిర్మించడం సామాన్య విషయం కాదన్నారు. సాంస్కృతిక వైభవంతో పాటు, ప్రకృతితో మమేకమయ్యేలా కోట నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇటువంటి ఘన చరిత్రను భావి తరాలకు తెలియచేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుల కృషి అభినందనీయమని పెమ్మసాని అభిప్రాయపడ్డారు.

**అద్భుత జల నిర్మాణాల సౌధం కొండవీడు : మంత్రి ఆనం**

రాష్ట్రంలో ఇప్పుడు జరిగే జలాశయాల అభివృద్ధి మనం చూస్తున్నామని, కానీ మన పూర్వీకులు, కొండపైన ఏడాది పొడవునా జలకళ ఉండేలా చెరువులు నిర్మించడం ఆషామాషీ విషయం కాదని దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇంజనీరింగ్ నిపుణులు, సర్ అర్థర్ కాటన్ వంటి మేధావులు లేని రోజుల్లో ఇంతటి అద్భుత జల నిర్మాణాలు చేయడం నిజంగా గర్వించాల్సిన అంశమన్నారు. ఇంతటి గొప్ప నిర్మాణ శైలి, విశిష్టతల కలయికైన కొండవీడు వైభవం కచ్చితంగా భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఆనం స్పష్టం చేశారు.

**కొండవీడు వైభవాన్ని, చరిత్రను భావితరాలకు తెలియచేయాలి : ఎంపీ లావు**

ఇటీవలే ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆధ్వర్యంలో భారీఎత్తున లక్షలాది సమక్షంలో ఎడ్లపందేలు నిర్వహించారని, అవి ప్రజలకు వినోదాన్న అందిస్తే..నేడు నిర్వహిస్తున్న కొండవీడు ఉత్సవాలు మన చారిత్రక వైభవాన్ని నేటియువతకు తెలియచేసే గొప్ప కార్యక్రమమని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధుల సహకారంతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొస్తాం : ప్రత్తిపాటి**

కొండవీడు కోట రెడ్డిరాజులు, శ్రీకృష్ణదేవరాయలు, కాకతీయులు, ముస్లిం చక్రవర్తుల పాలనా వైభవానికి ప్రతీకగా నిలిచిన గొప్ప చారిత్ర కేంద్రమని, ఇంతటి ఘనచరిత్ర కలిగిన ప్రాంతం గనుకే అన్ని విధాల అభివృద్ధి చేయాలని గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేశారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. 2014-19 మధ్య చంద్రబాబు రూ.40 కోట్లతో కొండపైకి అద్భుతమైన ఘాట్ రోడ్డు వేయించారని, తర్వాత కొండపైన అభివృద్ధికి రూ.20కోట్లు కేటాయించారని ప్రత్తిపాటి తెలిపారు. తర్వాత ప్రభుత్వం మారడంతో కోట అభివృద్ధి పడకేసిందన్నారు. ఎంపీ లావు సహకారంతో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేయూతతో కొండవీడుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ప్రత్తిపాటి ఈ సందర్భంగా తెలియచేశారు. పారిశ్రామికవేత్త నడికట్టు రామిరెడ్డి కొండవీడు అభివృద్ధికి రూ.100 కోట్లైనా ఇవ్వడానికి సిద్ధమని చెప్పడం నిజంగా చాలా గొప్ప విషయమని, ఆయన ఉదారతను ఎంత పొగిడినా తక్కువే అవుతుందని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.

# అమరావతి క్వాంటం వ్యాలీతో ఏపీలో సరికొత్త సాంకేతిక విప్లవం

గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ రంగంలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రమంత్రి జితేంద్రసింగ్ చేతుల మీదుగా తుళ్లూరు ఉద్దండరాయునిపాలెంలో క్వాంటం వ్యాలీ భవనానికి శంకుస్థాపన జరగడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు చారిత్రాత్మక ఘట్టమని, క్వాంటం వ్యాలీకి రాష్ట్ర ప్రభుత్వం 50 ఎకరాలు కేటాయించి, దేశంలోనే మొదటి 133 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు. ఆగస్టు నాటికి క్వాంటం వ్యాలీ భవనం నిర్మాణం పూర్తి చేసి, డిసెంబరు నాటికి క్వాంటం కంప్యూటర్‌ను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని, క్వాంటం వ్యాలీ రాష్ట్రానికి "క్వాంటం నెర్వ్ సెంటర్"గా మారనుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్



విజయవాడ (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు శనివారం 53వ డివిజన్ గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ జరిగింది. ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి టీడీపీ నాయకులు ఈ ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్‌కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలతో తరలిరావటం జరిగింది. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ రహదారులకు ప్రాధాన్యతిస్తాం

- వెల్లడించిన పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



పెదకూరపాడు (చైతన్యరథం): గ్రామాల్లోని రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతిస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ వ్యాఖ్యానించారు. శనివారం పెదకూరపాడు మండలం పాటిబండ్లలో రోడ్ల నిర్మాణికీ కృషి చేస్తామని అన్నారు. 39వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్... 100రోజులు 100 గ్రామాల కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం పాటిబడ్లలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. పెదకూరపాడు మండలంలో రైతులకు మంజూరైన పాస్ బుక్ లను పంపిణీ చేశారు. రాజముద్రతో మంజూరైన పాస్ పుస్తకాలను 50 మంది రైతులకు అందించారు. గత ప్రభుత్వం చేసిన కుట్రలను తారమారు చేస్తూ పాస్ పుస్తకాలను ఇవ్వడంపై ప్రతి ఒక్కరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మార్వో,ఎంపిడిఓ, మండల,గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్వాంటమ్ వ్యాలీ.. ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక ముందడుగు

- ఐబీఎం క్వాంటమ్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి నెట్టెం రఘురాం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఐబీఎం క్వాంటవమ్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం కావడం ఆంధ్రప్రదేశ్ సాంకేతిక చరిత్రలో మైలురాయిగా నిలిచిందని మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి క్వాంటం టెక్నాలజీలో అగ్రగామిగా ఉన్న ఐబీఎంతో భాగస్వామ్యం ద్వారా ఈ సెంటర్ స్థాపన, అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టే వ్యూహాత్మక నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని భవిష్యత్ ఆధారిత జ్ఞాన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఇది బలమైన పునాది అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించిన నినోబెల్ లక్ష్య పరిశోధన నిధి" రూ.100 కోట్లు రాష్ట్ర శాస్త్రీయ సామర్థ్యాలను మరింత బలోపేతం చేస్తాయని రఘురామ్ అన్నారు. క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం కమ్యూనికేషన్, ఆధునిక ఫిజిక్స్, కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ రంగాల్లో అత్యాధునిక పరిశోధనలకు ఈ నిధి దోహదం చేయనుందని తెలిపారు. యువ శాస్త్రవేత్తలకు అంతర్జాతీయ ప్రమాణాల ఫెలోషిప్‌లు, ప్రపంచ విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాలు, పరిశ్రమలతో అనుసంధానం, స్టార్టప్‌లకు ప్రోత్సాహం వంటి అంశాలకు ఇది కీలక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# క్వాంటంవ్యాలీ శంకుస్థాపన కార్యక్రమంలో మన్నవ



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిలో జరిగిన క్వాంటం వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. అమరావతిలో భారతదేశ తొలి క్వాంటం వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌తో కలిసి మోహనకృష్ణ పాల్గొన్నారు. క్వాంటమ్ వ్యాలీ రేపటి భవిష్యత్తు అని, ఆ భవిష్యత్తుకు చిరునామా అమరావతి అని అన్నారు. ఐటీ నుంచి డీప్ టెక్ వరకు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజనరీ నాయకత్వమే అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని ఆధునిక సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక సాంకేతిక హబ్‌గా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం విప్లవాత్మక ముందడుగులు వేస్తోందని అన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో రాజీప్రసక్తి లేదు

## గుమళ్లదిబ్బ బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతి పరామర్శ



కోవూరు, (చైతన్యరథం): గుమళ్లదిబ్బ కొత్త కాలనీలో బాలిక మృతి ఘటనపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఆమె స్పందించి చెన్నైలో ఉన్న బాధిత కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు. బాలిక తల్లిదండ్రులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి తాను అన్నివిధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఘటనపై విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని పోలీసు అధికారులకు ఆదేశాలిచ్చారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.




కనిగిరి ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ రిక్షాల పంపిణీ కార్యకరమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు

## కావలి టీడీపీ కార్యాలయంలో

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

కావలి, (చైతన్యరథం): ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. తాజాగా 40 మందికి రూ.27 లక్షల 97 వేల సహాయ నిధి పంపిణీ జరిగింది. ఇప్పటి వరకు కావలిలో మొత్తం రూ.7 కోట్ల 76 లక్షల 36 వేల పంపిణీ..357 దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో ఉన్నాయని వెల్లడించారు. అర్హులందరికీ సీఎం సహాయ నిధి అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కావలి ప్రాంత అభివృద్ధి వేగవంతమవుతోందన్నారు. కావలి నియోజకవర్గం పారిశ్రామిక హబ్‌గా కానున్నదని ప్రకటించారు. ఎమ్మెల్యే ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.



# జగన్ ఫొటో ఔట్!

## ఇక పాస్ పుస్తకాలపై రాజముద్ర మాత్రమే

### దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, ఒ (చైతన్యరథం): దర్శి మండలం, రాజంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అన్నవరంలో రైతులకు రాజముద్ర వేసిన పాస్ పుస్తకాలు అధికారులతో కలిసి పంపిణీ దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ చేశారు. దర్శి మండల తహసీల్దార్ ఎం. శ్రవణ్ కుమార్, మాజీ శాసనసభ్యుడు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు స్థానిక నాయకులు ఉన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ సొంతదారు రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉన్నాయన్నారు. భూకబ్జా చేయాలంటే భయపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. జనం ఆస్తులపై జగన్ బొమ్మలు ఇక ఉండవన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రతో పాస్ పుస్తకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, రాజంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట ఏడుకొండలు, గ్రామ నాయకులు ఫణితపు వెంకట్రామయ్య, ఫణితపు వెంకట్రావు, దామా కృష్ణ స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



మార్కాపురం, (చైతన్యరథం): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ‘స్పెషల్ గ్రీవెన్స్ డ్డ‘ నిర్వహించారు. ఈ స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి మార్కాపురం పట్టణ, మండలాల ప్రజలు విచ్చేసారు. ఈ సందర్భంగా 74 అర్జీలు అర్జీదారులు సమర్పించారు. ఈ సందర్భంగా అప్పటికప్పుడే అధికారులకు ఆదేశాలు జారీ చేసి సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. కొన్ని అర్జీలకు అధికారులకు నిర్ణీత గడువు లోగ పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేశారు. సందర్భంగా శాసనసభ్యుడు, కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాలకు మేరకు ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని ఇటువంటి సమస్య వచ్చినా ప్రజా దర్బార్‌కు విచ్చేసి అర్జీలు సమర్పించి పరిష్కారం పొందాలని ప్రజలకు పిలుపునిచ్చారు.




# అన్యాక్రాంత వక్ఫ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు

## వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కలెక్టర్‌తో భేటీ

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు వక్ఫ్ విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలో 2500 వేల ఎకరాల వక్ఫ్ భూమి ఉందని వాటిలో కొంతమేరకు అన్యాక్రాంతమయ్యాయని మరికొన్నిటికీ దొంగ పాస్ బుక్ లు తయారు చేసుకుని ఉన్నారని తెలిపారు. వాటిని గుర్తించి జిల్లా కలెక్టర్ కు అందజేశామని వాటి అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరామని మంగళవారం లోపు యాక్షన్ తీసుకుంటామని తెలిపినట్లు వివరించారు. ఉమీద్ పోర్టల్ లో వక్ఫ్ ఆస్తులను డిజిటలైజ్ చేసామని భారతదేశ వ్యాప్తంగా గెజిటెడ్ వక్ఫ్ ఆస్తులను మొట్టమొదట ఏపీ వక్ఫ్ బోర్డ్ 100% పూర్తి చేసిందని తెలిపారు. గతంలో 65 వేల ఎకరాలు గా ఉన్న వక్ఫ్ భూమిని, గెజిట్లు ఐఎఫ్ఆర్ లు, రికార్డులు అన్ని పరిశీలించి వాటిని 81 వేల ఎకరాలుగా గుర్తించి పోర్టల్ లో నమోదు చేశామని తెలిపారు. దేవాలయాల భూములు కాపాడినట్లు వక్ఫ్ భూములను కూడా కాపాడాలని చంద్రబాబు తనకు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.



ప్రస్తుతం అన్ నోటిఫైడ్ వక్ఫ్ ఆస్తులను దిష్టిలైజ్ చేయాలని, వాటికి అవసరమైన పత్రాలను త్వరితగతిన అర్జీదారులకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి నెల నిర్వహించాల్సిన వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ను బిజీ షెడ్యూల్స్ వల్ల నిర్వహించలేకపోయారని, భవిష్యత్తులో ప్రతినెల నిర్వహించవలసిందిగా సూచించినట్లు తెలిపారు. ఆస్తులను రక్షించడమే కాదు వాటి ద్వారా ఆదాయాన్ని పెంచి సంక్షేమం చేయాలని తెలిపారు. నెల్లూరులోని వక్ఫ్ భూమిలో మంత్రి నారాయణ ఇరవై కోట్ల రూపాయల సిఎస్సార్ నిధులతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని, కసుమూరులో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలను ప్రారంభిస్తామని శుభవార్త చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ముస్లిం సమాజానికి అండగా నిలబడతామని అన్నారు. కార్యక్రమంలో నన్నే సాహెబ్, ఇంతియాజ్, పాషా మొహిదీన్, నౌషాద్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేయండి

## సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, (చైతన్యరథం): రైతుల సంక్షేమం కోసం కలసికట్టుగా సహకార సొసైటీ పాలకవర్గ సభ్యులు పని చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి సహకార సొసైటీ కార్యాలయంలో శనివారం సొసైటీ అధ్యక్షులు,పాలకవర్గ సభ్యులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో బాధ్యతతో అప్పగించిన పదవి బాధ్యతలను రైతు సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సంస్థ ద్వారా రైతులకు సహాయం అందించేలా అధికారులు, పాలకవర్గ సభ్యులు చిత్త శుద్ధి తో తమ బాధ్యతలు నిర్వహించాలని ప్రత్యేకంగా కోరారు. సహకార సంస్థ కే మైలురాయిగా నిలవాలనీ ,మీ పదవులకు వన్నె తీసుకొని రావాలని కోరారు. భవిష్యత్ లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి మీరు ప్రధాన పాత్ర పోషిస్తారని కోరుకొంటున్నాను. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సహకార సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి సి సి అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి , డీసీఎంఎస్ ఛైర్మన్ నెట్టిం వెంకటేష్ ,బ్యాంకు సీఈఓ సురేఖ రాణి, డీసీఓ కృష్ణా నాయక్ ,రిటైర్డ్ సీఈఓ నరసింహారెడ్డి ,సహకార సొసైటీ అధ్యక్షులు వెంకట్రాముడు, గోపాల్ రెడ్డి, తుమ్మల మహబూబ్ బాషా, శివారెడ్డి, విజయకుమార్ ,చెన్నకేశవులు , బ్యాంకు అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాలకవర్గ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.




## గాయపడిన సీఐ, కానిస్టేబుళ్లకు మంత్రి సవిత పరామర్శ

హిందూపురం, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా హిందూపురంలో విధి నిర్వహణలో పోలీసులపై కత్తి దాడి ఘటన జరిగింది. పలు కేసుల్లో నిందితుడైన నాగేంద్రను అరెస్ట్ చేస్తుండగా, సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవి ఇద్దరినీ కత్తితో దాడి చేసి గాయపరిచారు. గాయాలతో హిందూపురం ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న పోలీసులను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పరామర్శించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, "పోలీసులు సమాజ రక్షణ కోసం ప్రాణాధారంగా పనిచేస్తున్నారు. వారిపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తు నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేలు చేసే ముఖ్యమంత్రి చంద్రబాబుకు మద్దతుగా నిలవండి



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, సంతోష్ నగర్ లో 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసించే ప్రాంతం. 31వ డివిజన్‌లో 125 కోట్ల రూపాయలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 200 కిలోమీటర్ల త్రాగునీటి పైప్‌లైన్లు, అన్ని విలీన గ్రామాలలో నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ డివిజన్ లో మంచినీటి సమస్య కోసం అంబాపురం, అక్కచెరువుపాడు ప్రాంతాలలో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి కూడా అతి త్వరలో శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. నెల్లూరు రూరల్ అభివృధికి నా శక్తికి మించి కృషి చేస్తున్నామన్నారు. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజలందరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల, టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, 31 వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కూకటి హరిబాబు యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీ మెంబర్ మానికల నాగమణి, టిడిపి నాయకులు ఖాదర్ భాష, సురేష్ నాయుడు, సుబ్బారావు, టీవీఎస్ కమల్, కమలుద్దీన్, శ్రీనివాసులు రెడ్డి, పద్మనాభరెడ్డి, అనిల్, రాము, కోటి, షఫీ, ఖాదర్ బాషా, సాంబయ్య, కృష్ణయ్య, మల్లి, వెంకటస్వామి, శేషారెడ్డి, సభాపతి, శ్రీకాంత్, షణ్ముగం, శివకుమార్, రాజయ్య నాయుడు, పద్మయ్య నాయుడు, గోపాలకృష్ణ, శ్రీహరి నాయుడు, కరిముల్లా, సతీష్, సుబ్బరాజు, దత్తాత్రేయ, సుధా, వాసు, సీనయ్య, రాజు, శ్రీనివాసుల, రాజు, కత్తి మల్లి, చరణ్, సత్తాజ్, మోహన్ రావు, గౌస్, జిలాని, ఆబిద్, మహమ్మద్, సలీం, రియాజ్, దొరసానమ్మ, కరీమా, మోబీనా, కుమారి, దేవసేనమ్మ, బీజేపీ నాయకులు వీరా స్వామి, జనార్ధన్ రాజు, మణి, జనసేన నాయకులు కరిమ్ తదితరులు పాల్గొన్నారు.

# చెంచు కుటుంబాలతో సహపంక్తి భోజనం

## ఒక్కో ఇంటికి రూ.50 వేల విలువైన సామగ్రి అందజేత

ఎర్రగొండపాలెం రూరల్, చైతన్యరథం): అనాదిగా చీకట్లో మగ్గుతున్న గిరిజన కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతమైన పాలుట్ల గిరిజన తాండాలో సోలార్ లైట్లను శు క్రవారం పొద్దుపోయాక లబ్ధిదారులతో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ పాలుట్ల గూడెంలోని ప్రజలు చీకట్లో మగ్గిపోతున్నారని తన దృష్టికి నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, గూడెం పెద్దలు తీసుకొచ్చారన్నారు. ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి వెంటనే అందుకు అవసరమైన నిధులను మంజూరు చేశారన్నారు. గూడేలను వీలైనంత త్వరగా అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు. కేవలం ఏడాదిలోనే పాలుట్ల గూడెంలో పీఎం జన్‌మన్ పథకం(అప్ గ్రేడ్ సోలార్ గృహ విద్యుదీకరణ) కింద 511 గుడిసెల్లో వెలుగులు నింపామన్నారు. ఒక్కో కుటుంబానికి 5 లైట్లు, రెండు ఫ్యాన్‌లు, యూఎ?సపీ పోర్టల్, బ్యాటరీ మొత్తం రూ. 50వేల విలువల చేసి సామగ్రిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ. 3కోట్ల నిధులతో వెలుగులు నింపామన్నారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఎవడబ్బ సొమ్మని.. మా పాసు పుస్తకాలపై మీ ఫొటో వేశారు!

ధర్మవరం, (చైతన్యరథం): ఎవరబ్బ సొమ్మని ప్రజల ఆస్తులకు సంబంధించిన పత్రాలపై మీ ఫోటోలు వేసుకున్నారని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వైసీపీపై విమర్శలు చేశారు. ధర్మవరం మండలం రావులచెరువు గ్రామంలో జరిగిన మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, జనసేన రాష్ట్ర నేత మధుసూదన్ రెడ్డితో పాటు కూటమి పార్టీల నాయకులు, ఆర్డీఓ మహేష్, అధికారులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంత్రి సత్యకుమార్ తో కలిసి శ్రీరామ్ రైతులకు రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములకే ఎసరు పెట్టారన్నారు. రీసర్వే పేరుతో లేని సమస్యలు సృష్టించి.. ప్రజల్ని ఇబ్బంది పెట్టారన్నారు. మన భూములపై మనకే హక్కులు ఉండాలి కానీ.. గత

## కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్, మంత్రి సత్యకుమార్, మధుసూదన్ రెడ్డి



ప్రభుత్వంలో వారి తాతలు సంపాదించిన ఆస్తుల్లాగా.. ప్రజల పాసుపుస్తకాలపై వారి ఫోటోలు వేసుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితమైన రీసర్వే చేసి.. చాలా ఏళ్లుగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. భవిష్యత్ లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా రీసర్వే చేసిన సమయంలో అన్ని అంశాలు పొందుపరిచారన్నారు. ప్రజల ఆస్తులపై ఎవరికీ హక్కులు ఉండవని స్పష్టంగా రాజముద్ర వేసి పాసుపుస్తకాలు అందజేస్తున్నారన్నారు. ఇంకా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. చిన్న చిన్న వాటికి కోర్టులకు వెళ్లి సమస్యలను పరిష్కారం కాకుండా చేసుకోవద్దని సూచించారు. మరోవైపు రావులచెరువు సాగునీటి చెరువుకు ఇప్పటికే నీరందించేలా చేశామని.. ఇప్పుడు ఎర్రగుంటపల్లి, సంగాల చెరువులకు కూడా నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ చొరవ తీసుకుని చెరువులకు నీరు వచ్చేలా చూడాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి సత్యకుమార్ కూడా కచ్చితంగా నీరు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# మలేషియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు

## ఆదేశ పర్యటనలోనే ప్రకటించిన ప్రకటించిన ప్రధాని మోదీ



మలేషియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండు రోజుల మలేషియా పర్యటన నిమిత్తం శనివారం కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్‌లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరించారు. పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. భారత్‌లో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్లువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు.

### అభివృద్ధికి విశ్వసనీయ భాగస్వామిగా..

భారత్‌ను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్‌ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేషియాను ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్, మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు.




# ఇక శ్రీరామ్ మందిర్ మయూర్ విహార్

## ఢిల్లీ మెట్రో స్టేషన్ పేరు మార్పు

ఈస్ట్ ఢిల్లీలోని మయూర్ విహార్ పాకెట్ 1 మెట్రో స్టేషన్ పేరు మార్చారు. శ్రీరామ్ మందిర్ మయూర్ విహార్‌గా పేరు పెట్టారు. మెట్రో స్టేషన్ పేరు మార్చినట్టు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈస్ట్ ఢిల్లీలోని మయూర్ విహార్ పాకెట్ 1 మెట్రో స్టేషన్ పేరు మార్చారు. శ్రీరామ్ మందిర్ మయూర్ విహార్‌గా పేరు పెట్టారు. మెట్రో స్టేషన్ పేరు మార్చినట్టు ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. పేరు మార్పు కోరుతూ స్థానికుల నుంచి చిరకాలంగా వస్తున్న విజ్ఞప్తులు, ప్రయాణికులను ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని ఈ మార్పు చేసినట్టు చెప్పింది.

# అన్నా చెల్లెళ్ల అనుబంధం ఎన్నడు వీడని రుణబంధం

పెళ్లి తర్వాత వధువు తన భర్తతో కలిసి అత్తవారింటికి వెళుతుంటే.. తల్లిదండ్రులు, తోబుట్టువులు, బంధువులు ఎంతగా ఎమోషన్ అవుతారో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. ఆ దృశ్యం చూస్తే ప్రతి ఒక్కరూ ఎంతో భావోద్వేగానికి గురవుతారు. కానీ, బీహార్ లో అంతకు మించిన భావోద్వేగ క్షణాలు కనిపించాయి. వివాహం అనంతరం అప్పగింతల తర్వాత నవ వధువు భర్తతో కలిసి కారులో బయలుదేరింది. తన అక్క విడిచి వెళ్లడం తట్టుకోలేకపోయిన తమ్ముడు, ఆమెను సాగనంపడానికి సైకిల్ పై బయలుదేరాడు. ఏదో కొద్ది దూరం అనుకుంటే పొరపాటే.. ఆమె ప్రయాణిస్తున్న కారు వెంటే దాదాపు 70 కిలోమీటర్ల వరకు ఏకధాటిగా సైకిల్ తొక్కాడు. ఈ ఘటన బీహార్‌లోని పూర్ణియా జిల్లా చంపానగర్‌లో జరిగింది. ఈ వీడియోను సుశాంత్‌బిసుప్రియ అనే యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఈ అద్భుత దృశ్యాలను చూసి నెటిజన్లు భావోద్వేగానికి లోనవుతున్నారు. 'డబ్బు, ఆస్తుల కోసం గొడవపడే ఈ కాలంలో ఇలాంటి అనుబంధాలు ఉండటం నిజంగా గ్రేట్' అని కొందరు, 'ఆ తమ్ముడి ప్రేమ వెలకట్టలేం' అని మరికొందరు, 'దేవుడు మీ అక్కకు నీలాంటి మంచి తమ్ముడినిచ్చాడు' అని ఒక నెటిజన్ కామెంట్ చేశారు. ప్రస్తుతం ఈ ఎమోషనల్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.




# రూ. 20 లంచం కేసు.... నిర్దోషిగా తేలిన మరునాడే మృతి!

## గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఓ నిజాయితీ పోలీసు దీనగాథ




ఇరవై రూపాయల లంచం తీసుకున్న కేసులో ఓ కానిస్టేబుల్ తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు 30 ఏళ్ల పాటు న్యాయపోరాటం చేశారు. కానీ, నిర్దోషిగా తేలిన మరుసటి రోజే ప్రాణాలు విడిచారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో తాజాగా ఈ ఘటన వెలుగు చూసింది. 1996లో వేజల్‌పూర్‌లో కానిస్టేబుల్‌గా ఉన్న బాబూభాయ్ ప్రజాపతిపై రూ.20 లంచం తీసుకున్నారనే ఆరోపణతో కేసు నమోదైంది. 2004లో సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చింది. తాను నిర్దోషినని మొదటి నుంచీ వాదిస్తున్న బాబూభాయ్ సెషన్స్ కోర్టు తీర్పును హైకోర్టులో సవాలు చేశారు. ఈ కేసులో దాదాపు 30 ఏళ్ల తరువాత ఇటీవల గుజరాత్ హైకోర్టు ఆయన నిర్దోషి అని తీర్పు వెలువరించింది. బాబూభాయ్‌పై నమోదు చేసిన కేసులో చట్టపరమైన లోపాలు ఉన్నాయని ఆయన తరపు లాయర్ వాదించారు. సాక్షుల వాంగ్మూలాల్లో కూడా తేడాలు ఉన్నాయని చెప్పారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించి బాబూభాయ్‌ని ఈ నెల 4వ తేదీన నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. తనపై పడిన అవినీతి మరక తొలగిపోయినందుకు బాబూభాయ్ ఆనందానికి అంతేలేకుండా పోయింది. అప్పటివరకూ ఆయనకు డిపార్ట్‌మెంట్‌లో ప్రొమోషన్లు నిలిచిపోయాయి. రావాల్సిన ప్రోత్సాహకాలు ఆగిపోయాయి. అవమాన భారంతోనే 30 ఏళ్లు గడిచిపోయాయి. తీర్పు వెలువడిన రోజు లాయర్ ఆఫీసులో బాబూభాయ్ తనకు కేసు నుంచి విముక్తి లభించినందుకు హర్షం వ్యక్తం చేశారు. 'సార్.. నా జీవితంపై పడిన అవినీతి మరక తొలగిపోయింది. ఇక దేవుడు నన్ను ఈ లోకం నుంచి తీసుకెళ్లిపోతే బాగుండును' అని అన్నారు. అయితే, ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని లాయర్ ఆయనకు సూచించారు. ఇందుకు సరేనన్న బాబూభాయ్ ఇంటికి వెళ్లిపోయారు. ఆ మరుసటి రోజే కన్నుమూశారు. 'తీర్పు వెలువడిన మరుసటి రోజు కోర్టు డాక్యుమెంట్స్ ఇచ్చేందుకు ఆయనకు కాల్ చేశాను. అప్పటికే బాబూభాయ్ మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు.' అని లాయర్ విచారం వ్యక్తం చేశారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు ఎదురుదెబ్బ

## జగదల్‌పూర్‌లో పండుగ రోజు 51 మంది లొంగుబాటు




మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారం లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాగా, బీజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కార్బెక్స్ వైర్లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు రూ.50వేల తక్షణ సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావాసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

## భారత్-అమెరికా
# మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారు

**ఇరుదేశాలకు గ్రేట్ న్యూస్: మోదీ**



భారత్, అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందం ఖరారైంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఫ్రేమ్ వర్క్ ఖరారు చేశాం. కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలకు ఇది గొప్పవార్త అని అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ధన్యవాదాలు తెలి పారు. 'భారత్, అమెరికాలకు ఇది గ్రేట్ న్యూస్. ఇరుదేశాల మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందానికి ఫ్రేమ్ వర్క్ ఖరారు చేశాం. ఇరుదేశాల మధ్య బలమైన సంబంధాల కోసం, వ్యక్తిగత నిబద్ధతతో కృషిచేసిన డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు. తాజా ఒప్పందం ఇరు దేశాల భాగస్వామ్యం, పెరుగుతున్న నమ్మకం, చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. అమెరికాతో కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం భారత్‌లోని వ్యవసాయదారులు, ఎంఎస్ఎంఈలు, స్టార్టప్ ఆవిష్కర్తలు, మత్స్యకారులకు కొత్త అవకాశాలు సృష్టిస్తుంది. ఇది 'మేక్ ఇన్ ఇండియా' లక్ష్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది. దీనిద్వారా మహిళలు, యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి' అని ఎక్స్‌లో మోదీ పేర్కొన్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో భారత ఉత్పత్తులపై ఉన్న 50 శాతం సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నట్లు వాషింగ్టన్ డీసీ పేర్కొంది. తమ దేశం నుంచి 500 బిలియన్ డాలర్ల విలువైన దిగు మతులకు భారత్ అంగీకరించిందని ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఒప్పందం ద్వారా భారతీయ ఎగుమతిదారులకు 30 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ తెరుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. దీన్ని చారిత్రాత్మక విజయంగా ఆయన అభివర్ణించారు.

# ఇటు చర్చలు.. అటు ఆంక్షలు!

- ఇరాన్‌పై ఒత్తిడి పెంచిన అమెరికా
- చమురు సరఫరా చేసే 15 సంస్థలు,
- ఇద్దరు వ్యక్తులు, 14 ట్యాంకర్లపై ఆంక్షలు



వాషింగ్టన్/టెహ్రాన్/మస్కట్: ఇరాన్‌లో ఖమైనీ నేతృత్వంలోని ప్రభుత్వంపై అమెరికా తీవ్రస్థాయిలో ఒత్తిడి పెంచింది. శుక్రవారం మధ్యాహ్నం కువైట్‌లో ఒమన్ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపింది. కొన్ని గంటల్లోనే ఇరాన్‌పై ఆంక్షలు విధించింది. అదే సమయంలో పశ్చిమాసియాకు సైనిక బలగాల తరలింపునూ కొనసాగించింది. ఇరాన్‌తో చర్చలు విఫలమైతే బలప్రయోగానికి వెనుకాడబోమని అమెరికా అధ్యక్ష కార్యాలయం ప్రతినిధి కరోలిన్ లీవిట్ ప్రకటిం చారు. శుక్రవారం మధ్యాహ్నం ఒమన్ రాజధాని కువైట్‌లో.. ఒమన్ మధ్యవర్తిత్వంలో అమెరికా, ఇరాన్ మధ్య పరోక్ష చర్చలు జరిగాయి. తొలుత ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, అధికారులతో ఒమన్ విదేశాంగ మంత్రి అల్బుసైది చర్చించారు. తర్వాత అమెరికా ప్రతినిధులు స్టీవ్ విట్కాఫ్, కుష్నర్‌లతో భేటీ అయి చర్చించారు. అణు అంశాలు, ప్రాంతీయ భద్రతపై ఇరు వర్గాల వాదనలు, సానుకూల అంశాల సమాచారాన్ని పరస్పరం అందించారు. ఈ చర్చలు సానుకూలంగా సాగాయని, మంచి ప్రారంభమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చెప్పారు. కానీ రాత్రికల్లా ఇరాన్‌పై అమెరికా ఆంక్షల ప్రకటన చేసింది.

**భారత సంస్థ, భారతీయ డైరెక్టర్‌పైనా..**

ఇరాన్ నుంచి చమురు తరలింపుపై ఆంక్షలు ఉన్నా.. తప్పుడు గుర్తింపుతో దొంగచాటుగా చమురు సరఫరా చేస్తున్నారంటూ.. 15 సంస్థలు, 14 భారీ రవాణా ట్యాంకర్లపై అమెరికా తాజాగా ఆంక్షలు విధించింది. ఆ సంస్థలు, ట్యాంకర్లు ఇరాన్ నుంచి చము రు, పెట్రోలియం ఉత్పత్తులు, పెట్రో రసాయనాలను తరలిస్తున్న ట్టు గుర్తించామని పేర్కొంది. చమురు, సంబంధిత ఉత్పత్తుల విక్రయాలతో వచ్చే సొమ్మును ఇరాన్ ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులను ఎగదోయడానికి వినియోగిస్తోందని ఆరోపించింది. కాగా, అమెరికా ఆంక్షలు విధించిన సంస్థలు, వ్యక్తుల్లో భారత్‌కు చెందిన ఎలివేట్ మెరైన్ మేనేజ్‌మెంట్ కంపెనీతోపాటు ఈ సంస్థ డైరెక్టర్ ఆకాశ్ అనంత్ షిండే ఉన్నారు.

# ఇస్లామాబాద్‌లో ఆత్మాహుతి దాడి

- 69 మంది మృతి..169 మందికి గాయాలు
- షియాలకు చెందిన మసీదులో భారీ పేలుడు
- మృతుల సంఖ్య మరింత పెరగవచ్చన్న అధికారులు
- 'తెహ్రీక్ ఎ తాలిబాన్ పాకిస్థాన్' పనేనని అనుమానం
- ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు పాక్ పర్యటనలో ఉండగానే ఘటన



ఇస్లామాబాద్: పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ శుక్రవారం భీకర ఆత్మాహుతి దాడితో దద్దరిల్లింది. తర్లై ప్రాంతంలో షియా ముస్లింలకు చెందిన ఖదీజతుల్ కుబ్రా మసీదు, ఇమాంబర్గా (అషూర్‌ఖానా)లో గుర్తు తెలియని ఆత్మాహుతి బాంబర్ తనను తాను పేల్చేసుకోవటంతో 69 మంది మరణించారు. 169 మంది గాయపడ్డారు. శుక్రవారం మ?ధ్యాహ్నం ప్రార్థనల సమయంలో మసీదులోకి వెళ్లేందుకు ప్రయత్నించిన ఆత్మాహుతి బాంబర్‌ను సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవటంతో గేటువద్ద అతడు ఈ దాడికి పాల్పడ్డాడు. తనను తాను పేల్చేసుకోవటానికి ముందు అతడు కాల్పులు కూడా జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులను ఉటంకిస్తూ పాకిస్థానీ జియో న్యూస్ టీవీ తెలిపింది. క్షతగాత్రులను పాకిస్థాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిమ్స్)తోపాటు ఇతర ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరు క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకావం ఉందని అధికారులు తెలిపారు. నగరం మొత్తం అత్యవసర పరిస్థితి ప్రకటించారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటంతో ఘటనా స్థలంలో పరిస్థితి హృదయ విదారకంగా ఉంది. ఈ పేలుడు శబ్దం కొన్ని కిలోమీటర్ల దూరం వినిపించినట్లు స్థానికులు మీడియాకు తెలిపారు. ఘటనా స్థలంలో చెల్లాచెదరుగా పడి ఉన్న మృతదేహాలు, శరీర భాగాల వీడియోలను స్థానిక మీడియా ప్రసారం చేసింది. సమీపంలోని ఆస్పత్రులు క్షతగాత్రులతో నిండిపోయాయి. ఈ దాడికి బాధ్యత వహిస్తూ వెంటనే ఎవరూ ప్రకటన చేయలేదు. అయితే, ఇది తెహ్రీక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్ (టీటీపీ) పని అయి ఉండొచ్చని పోలీస్ వర్గాలు తెలిపాయి. దాడికి పాల్పడిన వ్యక్తి పాకిస్థాన్ పౌరుడు కాదని పేర్కొన్నాయి. రెండు రోజుల పర్యటన కోసం పాకిస్థాన్‌కు వచ్చిన ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షౌకత్ మిర్జియోయెవ్ ఇస్లామాబాద్‌లో ఉండగానే ఈ దాడి జరగటం సంచలనం సృష్టించింది. ఈ దాడిని భారత్ ఖండించింది.

## అమెరికాలో 25 వేల మంది 'విదేశీ నేరగాళ్ల' అరెస్ట్

- వీరిలో భారత సంతతికి చెందిన 89 మంది



న్యూయార్క్: అక్రమ పద్ధతుల్లో అమెరికాకు చేరుకుని చట్ట వ్యతిరేక, నేర పూరిత చర్యలకు పాల్పడుతున్న విదేశీయుల జాబితాను ట్రంప్ ప్రభుత్వం విడుదల చేసింది. హత్యలు, లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా తదితర తీవ్ర నేరాలకు పాల్పడ్డారంటూ 25వేల మందిని ఈ జాబితాలో చేర్చారు. భారత్ సంతతికి చెందిన 89మంది కూడా ఆ జాబితాలో ఉన్నారు. 'అక్రమ నేరపూరిత విదేశీయుల' లిస్టులో వీరిని చేర్చారు. వీరందరినీ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) అరెస్టు చేసింది. అరెస్టు చేసిన వ్యక్తి పేరు, దేశం, నేర చరిత్ర వంటి వివరాలను ఫొటోతో సహా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తూ, విస్తృత ప్రచారం కల్పిస్తోంది. దీనివల్ల నేరాలకు పాల్పడు తున్న విదేశీయుల వివరాలు అమెరికా పౌరులు తెలుసుకుం టారని ' డీహెచ్ఎస్' అధికారులు తెలిపారు. చివరి విదేశీ నేరగాడిని ఏరివేసే వరకు తనిఖీలు కొనసాగుతాయని డీహెచ్ఎస్ స్పష్టం చేసింది.

## రష్యా మిలిటరీ ఉన్నతాధికారిపై కాల్పులు



మాస్కో: రష్యా సైనిక నిఘా విభాగం (జీఆర్‌యూ) లక్ష్యంగా మరోసారి దాడి జరిగింది. రష్యా మిలిటరీ ఇంటెలిజెన్స్ ఫస్ట్ డిప్యూటీ హెడ్ లెఫ్టినెంట్ జనరల్ వ్లాదిమిర్ అలెక్సీవ్ (64)పై శుక్రవారం గుర్తుతెలియని దుండగుడు కాల్పులు జరిపాడు. మాస్కోలోని వాయువ్య ప్రాంతంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అలెక్సీవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యాలోని సీనియర్ సైనిక అధికారులే లక్ష్యంగా జరుగుతున్న వరుస దాడుల్లో భాగంగానే ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. అలెక్సీవ్ 2011 నుంచి రష్యా మిలిటరీ ఇంటెలిజెన్స్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే దిశగా అబుదాబిలో రష్యా, ఉక్రెయిన్, అమెరికా దేశాల మధ్య రెండు రోజుల చర్చలు ముగిసిన మరుసటి రోజే ఈ దాడి జరగడం గమనార్హం.

### మ్యాన్‌హోల్ కవర్స్ చోరీ చేస్తే
## రూ.50 లక్షల ఫైన్: పాక్‌లో చట్టం



ఆర్థిక కష్టాల్లో కూరుకుపోయిన పాకిస్థాన్‌లో మ్యాన్‌హోల్ కవర్‌ల చోరీలు పెరగడం కలకలం రేపుతోంది. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు పంజాబ్ ప్రావిన్స్ ప్రభుత్వం ఓ ప్రత్యేక చట్టాన్ని కూడా తెచ్చింది. స్థానిక మీడియా ఈ చట్టాన్ని 'గట్టర్ లా' (మురుగు చట్టం- +ఃవతీ ళఱష) అని కూడా పేరు పెట్టేసింది. ఈ చట్టం ప్రకారం మ్యాన్‌హోల్ కవర్స్ చోరీ చేసిన వారికి గరిష్ఠంగా 10 ఏళ్ల కారాగార శిక్షతో పాటు రూ.50 లక్షల (పాకిస్థానీ కరెన్సీ) జరిమానా విధించే అవకాశం ఉంది. పంజాబ్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి మరియమ్ నవాజ్ ఇటీవల ఈ చట్టాన్ని ప్రవేశపెడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'పొద్దున్న సిబ్బంది మ్యాన్‌హోల్స్‌పై కవర్స్ ఏర్పాటు చేసి వెళితే సాయంత్రా ని కల్లా వాటిని జనాలు చోరీ చేస్తున్నారు. వీటిని చోరీ చేసే వారు, కొనుగోలు చేసే వారికి 10 ఏళ్ల వరకూ జైలు శిక్ష విధి స్తాం. మ్యాన్‌హోల్ కవర్స్ చోరీ కారణంగా మరణాలు సంభవిస్తే బాధ్యులకు గరిష్ఠంగా పదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.50 లక్షల జరిమానా విధిస్తాం' అని పేర్కొన్నారు. మ్యాన్‌హోల్‌పై కవర్ చోరీ కావడంతో ఓ తల్లీబిడ్డ అందులో పడి ఇటీవల మరణించ డం స్థానికంగా కలకలానికి దారి తీసింది. దీంతో, పంజాబ్ ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. పాక్‌లో ఆర్థిక కష్టాలు ఎక్కువ కావడంతో జనాలకు ఉపాధి కరువై చోరీలకు దిగు తున్నారని అక్కడి మీడియా చెబుతోంది. మ్యాన్‌హోల్ కవర్స్‌కు ఉన్న ఇనుప చట్రాలను మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసు కునే అవకాశం ఉండటంతో జనాలు చోరీలకు దిగుతున్నారట. వరల్డ్ బ్యాంకు- 2025 నివేదిక ప్రకారం పాక్‌లోని 45 శాతం మంది జనాభా పేదరికంలో మగ్గుతున్నారు. వీరిలో 16.5 శాతం మంది దుర్భర దారిద్ర్యంలో బతుకీడుస్తున్నారు.

స్పోర్ట్స్
చైతన్యరథం




# పాకిస్థాన్ బోణీ

## టి-20 ప్రపంచ కప్‌లో తొలి విజయం - గట్టి పోటీ ఇచ్చిన నెదర్లాండ్స్

టి-20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్ బోణీ కొట్టింది. కొలంబో వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో మూడు వికెట్ల తేడాతో పాకిస్థాన్ గెలిచింది. 148 పరుగుల లక్ష్యాన్ని మూడు బంతులు మిగిలి ఉండగానే అందుకుంది. అయితే పసికూన అయిన నెదర్లాండ్స్ కూడా పాక్‌కు గట్టి పోటీ ఇచ్చింది. గెలుపు కోసం నెదర్లాండ్స్ బౌలర్లు తీవ్రంగా శ్రమించి విఫలమయ్యారు. చివర్లో ఫహీమ్ అష్రఫ్ దూకుడుగా ఆడి.. పాక్‌కు విజయాన్ని అందించాడు.

టాస్ ఓడిన నెదర్లాండ్స్ మొదట బ్యాటింగ్ చేసింది. పాక్ బౌలర్ల ధాటికి 19.5 ఓవర్లలో 147 పరుగులకు ఆలౌటైంది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో స్కాట్ ఎడ్వర్డ్స్ (37) , బాస్ డీ లీడే (30) రాణించారు. మైఖేల్ లెవిట్ (24), కొలిన్ అకెర్మాన్ (20) ఫర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ మీర్జా 3 వికెట్లు తీశాడు. మహ్మద్ నవాజ్, అబ్రార్ అహ్మద్, సయిమ్ అయూబ్ చెరో రెండు వికెట్లు పడగొట్టగా.. షాహీన్ అఫ్రిది ఒక వికెట్ తీసుకున్నారు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను అందుకుంది. పాక్ బ్యాటర్లలో సాహిబ్జాదా ఫర్హాన్ (47) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఫహీమ్ అష్రఫ్ (29), అయూబ్ (24) ఫర్వాలేదనిపించారు. బాబర్ అజామ్ 15 పరుగులు మాత్రమే చేశాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్ తలో రెండు వికెట్లు తీశారు. కైల్ క్లైన్, లోగాన్ వాన్ బీక్, రోలోఫ్ వాన్ డెర్ మెర్వే తలో ఒక వికెట్ సాధించారు. నెదర్లాండ్స్ లాంటి పసికూనపైనా 148 పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు పాకిస్థాన్ తీవ్రంగా శ్రమించింది. ఒకానొక దశలో ఏడు వికెట్లు కోల్పోయి.. 20 బంతుల్లో 33 పరుగులు చేయాల్సిన స్థితిలో పాకిస్థాన్ పడింది. చివర్లో ఫహీమ్ అష్రఫ్ (11 బంతుల్లో 29) చెలరేగి ఆడి పాకిస్థాన్‌ను విజయతీరాలకు చేర్చాడు. అంతేకాక 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డునూ అందుకున్నాడు.

### బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో మార్పులు..

# రోహిత్, కోహ్లీలకు షాక్.!



భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు సంబంధించి ఆటగాళ్ల వార్షిక సెంట్రల్ కాంట్రాక్టులలో భారీ మార్పులు చేసిందని సమాచారం. టీమిండియా దిగ్గజ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు ఈ కొత్త జాబితాలో డిమోషన్ లభించినట్టు తెలుస్తోంది.

బీసీసీఐ కాంట్రాక్టుల జాబితాలో చారిత్రాత్మక మార్పులు చేసినట్టు తెలుస్తోంది. టీమిండియా వెటరన్ బ్యాటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీని 'ఏ' గ్రేడ్ నుంచి 'బి' గ్రేడ్‌లోకి మార్చినట్టు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అదే విధంగా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సైతం 'బి' కేటగిరిలోనే ఉన్నాడు. ఇక ఎ-కేటగిరీలో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఉన్నారు.

ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్లకు రోహిత్-కోహ్లీ జోడీ వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. ఇంతకు ముందు వారు ఎ+ కేటగిరీలో ఉంటూ.. బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7కోట్ల వార్షిక వేతనం అందుకున్నారు. గ్రేడ్-ఎ ప్లేయర్లు రూ.5కోట్లు, గ్రేడ్-బి ఆటగాళ్లు రూ.3 కోట్లు, గ్రేడ్-సి ప్లేయర్లు రూ.కోటి మేర అందుకుంటారు. అయితే ఇకపై ఎ+ కేటగిరీని పూర్తిగా తొలగించనున్నట్టు సమాచారం. అందుకే ఎ+ కేటగిరీ వాళ్లను నేరుగా 'ఏ' గ్రేడ్‌లో ఉంచారు. అయితే కొత్త విధానంలో చెల్లింపులు ఎలా ఉంటాయనే విషయంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. మీడియా కథనాల ప్రకారం.. ఏయే కేటగిరీల్లో ఎవరెవరు ఉన్నారంటే..

**లిస్ట్‌లో 30 మంది పేర్లు..**

గతేడాది మొత్తం 34 మంది ఆటగాళ్లను సెంట్రల్ కాంట్రాక్టుల్లో చేర్చారు. ఈ ఏడాది 30 మంది మాత్రమే ఉన్నారని తెలుస్తోంది. యువ బ్యాటర్ సాయి సుదర్శన్ తాజాగా ఈ జాబితాలో చేరగా.. ముగ్గురు ఆటగాళ్లు గ్రేడ్-ఎలో ఉండగా, 11 మంది గ్రేడ్-బిలో, 16 మంది గ్రేడ్-సిలో చోటు దక్కించుకున్నారని సమాచారం. ఈ ఒప్పందం 2025 అక్టోబరు 1 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకు ఉండనుంది. అయితే ఈ విషయమై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా విడుదల కాలేదు.

**మీడియా నివేదికల ప్రకారం..**

గ్రేడ్-A: శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా

గ్రేడ్-C: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, రిషభ్ పంత్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్

గ్రేడ్-C: అక్షర్ పటేల్, తిలక్ వర్మ, శివమ్ దూబె, రింకు సింగ్, ధ్రువ్ జురేల్, సాయి సుదర్శన్, హర్షిత్ రాణా, నితీశ్‌కుమార్ రెడ్డి, వరుణ్ చక్రవర్తి, అభిషేక్ శర్మ, రవి బిష్ణోయ్, రుతురాజ్ గైక్వాడ్

## మనకు సవాల్ విసిరే సామర్థ్యం పాకిస్థాన్‌కు లేదు: ఇర్ఫాన్ పఠాన్



టీ20 ప్రపంచ కప్ షెడ్యూల్ ప్రకారం ఈ నెల 15న శ్రీలంకలోని కొలంబో వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య లీగ్ మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ బంగ్లాదేశ్‌కు మద్దతుగా నిలుస్తున్న పాక్.. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తామని ఇటీవల ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాక్ నిర్ణయంపై టీమిండియా మాజీ క్రికెటర్లతో సహా ఇతర దేశాల మాజీలూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పాక్ నిర్ణయంపై తాజాగా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించాడు. ఈ మ్యాచ్ విషయంలో పాక్ కచ్చితంగా యూటర్న్ తీసుకుంటుందన్నాడు.

తన యూట్యూబ్ ఛానల్‌లో టీ20 ప్రపంచ కప్-2026 గురించి ఇర్ఫాన్ పలు విషయాలను వెల్లడించాడు. 'గ్రూప్ స్టేజ్‌లో మనకు పెద్దగా సవాళ్లు లేవు. అలానే టీమిండియాతో మ్యాచ్‌ను బహిష్కరించాలని పాక్ నిర్ణయం తీసుకుంది. కానీ ఏ సమయంలోనైనా వారు యూటర్న్ తీసుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ వారు యూటర్న్ తీసుకున్నా.. మనకు సవాల్ విసరగల సామర్థ్యం వారికి ఉందా? గత వరల్డ్ కప్‌లో భారత్, పాక్ మ్యాచ్‌లను తీసుకుంటే.. ఆ జట్టు మనకు ఛాలెంజ్ విసిరే పరిస్థితులు కనిపించడం లేదు. ఆ జట్టుపై భారత్ మూడుసార్లు ఆసియా కప్ టోర్నీలో గెలిచింది. పాక్ మీద భారత్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది' అని ఇర్ఫాన్ పఠాన్ అన్నాడు.

ఫిబ్రవరి 15న భారత్‌తో జరగనున్న ఐసీసీ టీ20 ప్రపంచ కప్ 2026 గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌ను బహిష్కరించాలని పాక్ తీసుకున్న నిర్ణయాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి కూడా తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయం 'క్రీడా స్ఫూర్తికి విరుద్ధం' అని అభివర్ణించింది.



## టీ20 ప్రపంచ కప్ వేళ గూగుల్ ప్రత్యేక డూడుల్

టీ20 ప్రపంచ కప్-2026 వేళ ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్.. ప్రత్యేక డూడుల్‌ను రూపొందించింది. ఈ మెగా టోర్నీ ప్రారంభానికి గుర్తుగా వివిధ రంగులతో క్రికెట్‌ను సూచిస్తూ డూడుల్‌ను క్రియేట్ చేసింది.

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న టీ20 ప్రపంచ కప్ శనివారం మొదలైంది. కొలంబో వేదికగా పాకిస్థాన్, నెదర్లాండ్స్ మధ్య మొదటి మ్యాచ్ జరిగింది. అయితే ఈ ఐసీసీ టోర్నీని పురస్కరించుకుని గూగుల్ ప్రత్యేక డూడుల్‌ను సృష్టించింది. ప్రపంచకప్ వేడుకలను గుర్తు చేసుకునేందుకు ఈ డూడుల్‌ను రూపొందించినట్టు గూగుల్ తెలుపగా.. బాల్, బ్యాట్, వికెట్లతో పాటు వివిధ రంగులను జత చేసింది.

గూగుల్ డూడుల్ అంటే...

గూగుల్ డూడుల్ అనేది ఒక ప్రత్యేకమైన రోజు, పండుగ, సాంస్కృతిక క్షణం, చారిత్రక సంఘటనకు గుర్తుగా జరుపుకోవడానికి సింబల్‌గా క్రియేట్ చేస్తారు. ఒక ప్రత్యేక సందర్భం వచ్చినప్పుడల్లా గూగుల్ తన హోమ్‌పేజీ లోగోను క్రియేటివ్, ఇంటరాక్టివ్ డిజైన్‌గా మారుస్తుంది. దీన్నే మనం డూడుల్ అని పిలుస్తాం. గూగుల్ ఇప్పటికే 5,000 కంటే ఎక్కువ డూడుల్‌లను సృష్టించింది. ఐసీసీ టీ20 ప్రపంచ కప్-2026 కోసం గూగుల్ క్రియేట్ చేసిన ఈ డూడుల్ వాటిలో ఒకటిగా నిలిచింది.

### ప్రపంచ కప్ విజేత యువ భారత్‌కు

## బీసీసీఐ భారీ నజరానా




అండర్-19 ప్రపంచ కప్-2026 విశ్వవిజేతగా యువ భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ టైటిల్ ను సొంతం చేసుకున్న టీమిండియాకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. ప్రపంచ కప్ గెలిచిన యువ భారత క్రికెట్ బృందానికి రూ.7.50 కోట్ల బహుమతి ఇస్తున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. శుక్రవారం హరారే వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ 100 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 175 పరుగులతో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. అండర్-19 వరల్డ్ కప్‌లో యువ భారత్ విజయం సాధించడంపై యావత్ దేశం, బీసీసీఐ గర్వంగా ఉందని తెలిపారు. ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోకుండా ప్రపంచ కప్‌ను సొంతం చేసుకున్న టీమిండియా ప్రదర్శన అద్భుతమని ఆయన కొనియాడారు. ఈ నేపథ్యంలో భారత జట్టుకు రూ.7.50 కోట్లు బహుమతిగా బీసీసీఐ ప్రకటించిందని దేవ్‌జిత్ సైకియా వెల్లడించారు.

భారత ప్రధాని నరేంద్ర మోదీ సైతం విజేతలకు అభినందనలు తెలిపారు. 'భారత క్రికెట్ వెలుగుతోంది. మన అండర్-19 జట్టు వరల్డ్ కప్ గెలవడం గర్వంగా ఉంది. మన జట్టు అద్భుతంగా ఆడింది. చక్కటి నైపుణ్యాలను ప్రదర్శించింది. ఈ విజయం, వారి పోరాట పటిమ ఎంతోమందిలో స్ఫూర్తిని నింపింది. మన క్రికెటర్లకు నా అభినందనలు' అని ప్రధాని యువ భారత జట్టును ప్రశంసించారు.

చైతన్య రథం సినిమా
ఆదివారం 8 ఫిబ్రవరి 2026

### ఆ యంగ్ హీరోని జూ.ఎన్టీఆర్, బాలయ్య

# గైడ్ చేస్తున్నారా?



టాలీవుడ్ యంగ్ హీరోలని చాలా దగ్గరగా వాచ్ చేస్తుంటారు స్టార్ హీరోలు. వారికి కొన్ని చూచనలు, సలహాలు కూడా ఇస్తుంటారు. కొన్ని తప్పులు చేస్తే మళ్లీ అలాంటి పొరపాట్లు చేయకండని హెచ్చరిస్తూ గైడ్ చేస్తుంటారు. ప్రస్తుతం యంగ్ హీరో మాస్ కా దాస్ విషయంలోనూ ఇదే జరుగుతోంది. విశ్వక్‌సేన్ గత కొన్ని నెలలుగా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్నాడు. 'దాస్ క ధమ్కీ' తర్వాత వరుసగా మూడు ఫ్లాపుల్ని ఎదుర్కొన్నాడు. ఇందులో 'లైలా' కోసం చాలా వరకు శ్రమించాడు. ఫస్ట్ టైమ్ లేడీ గెటప్ వేసి రిస్క్ చేసినా కూడా ఫలితం లేకుండా పోయింది. ఈ నేపథ్యంలోనే ఎన్టీఆర్, బాలయ్య... విశ్వక్‌సేన్‌ని గైడ్ చేసినట్టుగా తెలుస్తోంది. ఈ ఇద్దరితో విశ్వక్‌కు మంచి అనుబంధం ఉంది. మంచి సాన్నిహిత్యం కూడా ఉంది. విశ్వక్‌కు వీరితో పాటు యంగ్ హీరో సిద్దూ జొన్నలగడ్డతోనూ మంచి అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల 'లైలా' ఫ్లాప్ తరువాత విశ్వక్ సేన్‌కు ఎన్టీఆర్, నందమూరి బాలకృష్ణ ఓ సలహా ఇచ్చారట. మరోసారి 'లైలా' తరహా సినిమాలకు దూరంగా ఉండాలని, అలాంటివి అటెంప్ట్ చేయొద్దని గట్టిగా చెప్పారట.



## సూర్యతో ఫిక్స్.. గురిపెట్టి మరీ వస్తున్నాడా?

కొన్నాళ్లుగా సూర్య స్ట్రెయిట్ తెలుగు సినిమాపై డిస్కషన్స్ జరిగాయి. ఫైనల్‌గా లాస్ట్ ఇయర్ లక్కీ భాస్కర్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య సినిమా సెట్స్ మీదకు వెళ్లింది. మహేష్‌లాంటి స్టార్ హీరోతో సినిమా చేసిన తర్వాత ఏ డైరెక్టర్‌కి అయినా వరుస ఆఫర్లు వస్తాయి. కానీ పరశురామ్‌కు మాత్రం ఆ మ్యాజిక్ జరగలేదు. సూపర్ స్టార్ మహేష్‌తో 'సర్కారు వారి పాట' సినిమా చేసిన ఈ డైరెక్టర్ నెక్స్ట్ ఛాన్స్ కోసం కాస్త వెయిట్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే విజయ్ దేవరకొండకు 'గీత గోవిందం' లాంటి బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చాడు కాబట్టి అతనితోనే 'ది ఫ్యామిలీ' స్టార్ మూవీ చేశాడు. ఆ సినిమా కూడా అంచనాలను అందుకోలేకపోయింది. ఆఫర్ వెయిటింగ్ పరశురామ్‌కి ఒక స్టార్ ఛాన్స్ దక్కినట్టు తెలుస్తుంది.
ఆ యంగ్ హీరోని జూ.ఎన్టీఆర్, బాలయ్య గైడ్ చేస్తున్నారా? పాన్ ఇండియా స్టార్‌తో పరశురాం.. అది కూడా ఒక భాషకు సంబంధించిన స్టార్ కాదు పాన్ ఇండియా స్టార్‌తో మూవీ ఓకే అయినట్టు తెలుస్తోంది. ఇంతకీ పరశురామ్‌తో సినిమా చేస్తున్న స్టార్ ఎవరంటే కోలీవుడ్ స్టార్ అని టాక్. తమిళ సినిమాలే చేస్తున్నా కూడా తెలుగులో సూర్యకు బీభత్సమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. అతను చేసిన 'గజిని' సినిమా నుంచి సూర్యకు తెలుగులో విపరీతమైన ఫాలోయింగ్ వచ్చింది. అప్పటి నుంచి సూర్య ఏ సినిమా వచ్చినా తెలుగు ఆడియన్స్ స్ట్రెయిట్ తెలుగు హీరోని ఆదరించినట్టు ఆదరిస్తారు.

## మెహర్ రమేష్ ఇంట విషాదం..

### ఒకే తేదీన తల్లి, అత్త మరణం, డైరెక్టర్ ఎమోషనల్ పోస్ట్!



టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ అత్తమ్మ పద్మావతి శనివారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ విషయాన్ని మెహర్ రమేష్ సోషల్ మీడియా ద్వారా ఎమోషనల్‌గా షేర్ చేశారు. తన అత్తమ్మలో తల్లిని చూసుకున్నానని, 2003 ఫిబ్రవరి 7న తన తల్లి మరణించిన అదే తేదీన అత్తమ్మను కూడా కోల్పోవడం తీరని లోటుగా మిగిలిందని పేర్కొన్నారు. ఈ పోస్టు అభిమానులు, సినీ ప్రముఖులను కలచివేసింది. మెహర్ రమేష్ వరుస పరాజయాల తర్వాత అవకాశాల కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ వ్యక్తిగత విషాదం చోటుచేసుకోవడం మరింత బాధాకరంగా మారింది.

ప్రముఖ డైరెక్టర్ మెహర్ రమేష్ అత్తమ్మ తుపాకుల పద్మావతి శనివారం మరణించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్‌మీడియా ద్వారా ఎమోషనల్‌గా షేర్ చేసుకున్నారు.

టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన అత్తమ్మ తుపాకుల పద్మావతి శనివారం (ఫిబ్రవరి 7) తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ వార్త మెహర్ రమేష్ కుటుంబాన్ని మాత్రమే కాదు, ఆయన బంధువులు, సన్నిహిత సినీ వర్గాలను కూడా తీవ్రంగా కలచివేసింది. తన జీవితంలో అత్యంత ఆప్తురాలైన వ్యక్తిని కోల్పోయిన బాధను మెహర్ రమేష్ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగపూరితంగా పంచుకున్నారు.

## రాజు గారికి దొరకని రావిపూడి..?



అయితే సంక్రాంతికి వస్తున్నాం హిట్ పడగానే మళ్లీ దిల్ రాజుతోనే అనిల్ సినిమా ఉంటుందని అనుకోగా... ఆల్రెడీ సాహుతో ప్రాజెక్ట్ కమిటై మన 'సంక్రాంతికి వస్తున్నా'తో మరో సూపర్ హిట్ ఇచ్చాడు.

టాలీవుడ్ హిట్ మిషన్ గా క్రేజ్ తెచ్చుకున్నాడు డైరెక్టర్ అనిల్ రావిపూడి. దర్శకుడిగా పటాస్ నుంచి ఈ సంక్రాంతికి వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' వరకు అతను తీసిన సినిమా హిట్ పక్కా అనేలా క్రేజ్ తెచ్చుకున్నాడు. ముఖ్యంగా సంక్రాంతి సీజన్‌కి అనిల్ రావిపూడి నుంచి వచ్చే సినిమాలు ప్రేక్షకులను విపరీతంగా అలరిస్తున్నాయి. ఈ క్రమంలో ఆ డైరెక్టర్‌తో సినిమాలు చేసేందుకు మేకర్స్ ఆసక్తిగా ఉన్నారు. అయితే తన మొదటి సినిమా పటాస్‌ని కళ్యాణ్‌రామ్ ప్రొడక్షన్‌లో చేసిన అనిల్ రావిపూడి ఆ తర్వాత సుప్రీం నుంచి వరుస సినిమాలు దిల్ రాజు బ్యానర్‌లోనే చేశాడు.

బాలకృష్ణతో చేసిన భగవంత్ కేసరి.. దిల్ రాజుతో వరుస సినిమాలు చేస్తూ వచ్చిన అనిల్ రావిపూడి బాలకృష్ణతో చేసిన భగవంత్ కేసరి సినిమా మాత్రం షైన్ స్క్రీన్ బ్యానర్‌లో సాహు గారపాటితో చేశాడు. ఆ సినిమా సక్సెస్ అవ్వడమే కాదు నేషనల్ అవార్డ్ కూడా తీసుకొచ్చింది. ఆ సినిమాతో నిర్మాత సాహు, డైరెక్టర్ అనిల్ కాంబినేషన్‌కి డిమాండ్ పెరిగింది. మధ్యలో దిల్ రాజుతో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా చేశాడు అనిల్ రావిపూడి. గేమ్ ఛేంజర్ లాసుల నుంచి దిల్ రాజుని కాస్త ఒడ్డెక్కించే ప్రయత్నం చేశాడు.

## భారత్‌లో అత్యంత చర్చనీయాంశమైన హిట్ అండ్ రన్ కేసులు




మలయాళ వెటరన్ నటుడు మణియన్ పిళ్లై రాజు ఈ నెల 5వ తేదీ రాత్రి తిరువనంతపురంలో జరిగిన హిట్ అండ్ రన్ కేసులో అరెస్ట్ అయ్యారు. ఆయన ప్రయాణిస్తున్న కారు ఒక బైక్‌ను ఢీకొనగా, ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆపకుండా వెళ్లిపోవడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. భారతదేశంలో సెలబ్రిటీలు... హిట్ అండ్ రన్ కేసుల్లో ఇరుక్కోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో జరిగిన కొన్ని సంచలన కేసుల వివరాలు పరిశీలిస్తే...

బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్‌ఖాన్ కేసు అప్పట్లో పెను సంచలనం సృష్టించింది. ఈ కేసు భారతీయ సినీ చరిత్రలోనే అతిపెద్ద హిట్ అండ్ రన్ కేసుగా రికార్డులకెక్కింది. 2002 సెప్టెంబరు 28 రాత్రి ముంబైలోని బాంద్రాలో సల్మాన్ ప్రయాణిస్తున్న ల్యాండ్ క్రూజర్ కారు ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఒకరు మరణించగా, నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో సల్మాన్ తాగి డ్రైవ్ చేస్తున్నాడని ఆయన బాడీగార్డ్ రవీంద్ర పాటిల్ సాక్ష్యం ఇచ్చారు. అయితే 13 ఏళ్ల తర్వాత సల్మాన్ డ్రైవర్ అశోక్ సింగ్ తానే కారు నడిపానని కోర్టులో చెప్పారు. 2015లో సెషన్స్ కోర్టు ఐదేళ్ల శిక్ష విధించినా... అదే ఏడాది బాంబే హైకోర్టు సాక్ష్యాలు సరిగ్గా లేవని ఆయన్ని నిర్దోషిగా విడుదల చేసింది.

తెలుగు సినీ పరిశ్రమలోనూ కొందరు నటులు ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొన్నారు. పాపులర్ మాస్ హీరో సోదరుడి పేరు అప్పట్లో వినిపించింది. 2017లో ఒక రోడ్డు ప్రమాదంలో మరణించక ముందు గతంలో అతివేగంగా డ్రైవ్ చేసి ప్రమాదాలకు కారణమయ్యారనే ఆరోపణలు అతడిపై ఉన్నాయి. ఒక టాలీవుడ్ యువ హీరో గతంలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు. అయితే ఇది హిట్ అండ్ రన్ కాకపోయినా సెలబ్రిటీల నిర్లక్ష్యపు డ్రైవింగ్‌పై చర్చకు దారితీసింది.

కొందరు వర్ధమాన నటులు, క్యారెక్టర్ ఆర్టిస్టులు రాత్రివేళల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడటం, గొడవలకు దిగడం వంటి సంఘటనలపై వార్తలు వస్తూనే ఉన్నాయి.

తమిళ చిత్ర సీమలోను.. కోలీవుడ్‌లోను హిట్ అండ్ రన్, డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికిపోయిన సెలబ్రిటీ కేసులు ఉన్నాయి.

2000లో చెన్నైలో నటుడు ఆనంద్ డ్రంకెన్ డ్రైవ్ చేస్తూ ఒక పోలీస్ ఆఫీసర్‌ను ఢీకొన్నారు. ఆ అధికారి తర్వాత మరణించారు. ఈ కేసులో ఆనంద్ జైలు శిక్ష అనుభవించి, తర్వాత బాధితుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి సెటిల్ చేసుకున్నారు.

ఇతర పరిశ్రమల్లో... కన్నడ, మలయాళ రంగాల్లో పరిశీలిస్తే కన్నడ నటి దివ్య సురేష్ హిట్ అండ్ రన్ కేసులో నాడు బుక్కయ్యారు. అక్టోబర్ 2025లో బెంగళూరులో ఒక బైక్‌ను ఢీకొట్టి ఆపకుండా వెళ్ళిపోయిన కేసులో ఈ నటి చిక్కుకున్నారు. ఫ్లైట్ అందుకోవాలనే కంగారులో ఆపలేదని ఆమె తర్వాత వివరణ ఇచ్చారు.

ఇప్పుడు మలయాళ నటుడు మణియన్ పిళ్లై రాజు హిట్, రన్ కేసులో అరెస్టయ్యారు. తాజా కేసులో ఈయన కారు నంబర్ ప్లేట్ ప్రమాద స్థలంలో పడిపోవడంతో పోలీసులు గుర్తుపట్టారు. తాను భయం వల్ల ఆపలేదని ఆయన అంగీకరించారు.

హిట్ అండ్ రన్ కేసుల్లో ఇరుక్కున్న ఇతర ప్రముఖుల వివరాలను పరిశీలిస్తే.. బాలీవుడ్ నటుడు దలీప్ తాహిల్ 2018లో తాగి డ్రైవ్ చేస్తూ ఒక ఆటోను ఢీకొట్టి పారిపోవడానికి ప్రయత్నించినందుకు 2 నెలల జైలు శిక్ష పడింది. సెలబ్రిటీ కుటుంబం నుంచి వచ్చిన సంజీవ్ నందా స్టార్ కిడ్ కాకపోయినా అతడు బీఎండబ్ల్యూతో ఆరుగురిని తొక్కించి పారిపోయాడు. 1999లో ఈ కేసు సంచలనమైంది. అతడికి ఐదేళ్ల శిక్ష పడింది.

మరో ప్రముఖుడి కొడుకు పునీత్ ఇస్సార్ కుమారుడు ముంబైలో రోడ్డు ప్రమాదానికి కారణమై పారిపోయారనే ఆరోపణలు ఎదుర్కొన్నారు.